
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 5,జులై 2024 | 16 పేజీలు

## హుజూర్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం




మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 16లో..

## ఉపాధిహామీలో అవినీతి కహానీ



- పనులచోట కనిపించని బోర్డులు
- బోర్డులు ఏర్పాటు పేరుతో నిధులు స్వాహా?
- సోషల్ ఆడిట్లో బయటపడ్డ అసలు నిజాలు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- దస్త్రాల్లో ఉన్న పనులు ఫీల్డ్ మీద కనిపించడం లేదు

శాలిగౌరారం ప్రభాతవార్త: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వహణ అవినీతికి చిరునామాగా నిలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఈ పథకంలో అడుగడుగునా లోపాలు వెలుగు చూస్తున్నాయి. నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలంలో డిసెంబర్ 2021 నుండి మార్చి 2023 వరకు జరిగిన పనులకు సంబంధించి 13వ విడదత సామాజిక తనిఖీ బృందం చేసిన తనిఖీలలో రూ.19లక్షల అవకతవకలు జరిగినట్లు డీఆర్‌డిఏ అదనపు పీడీ కె నవీన్ కుమార్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా వేదికలో వెల్లడించారు.

2లో...

## సీఎంఆర్ లక్ష్యం ఇప్పట్లో నెరవేరేనా!

- అప్పజెప్పేది కొండంత అయితే...
- తిరిగి వచ్చేది గోరంత
- మిల్లర్ల నిర్లక్ష్యం .. ప్రభుత్వానికి చేరని బియ్యం
- అవసరం అనుకుంటే ఏసీబీను రంగంలోకి దించుతాం
- రైస్ మిల్లులపై హై కోర్టు సీరియస్





భువనగిరి, ప్రభాతవార్త : సీఎంఆర్ వ్యవహారంలో కొంతమంది రైస్ మిల్లర్లు గోల్‌మాల్ చేస్తున్నారన్న ఆరోపణలు జిల్లాలో బలంగా వినిపిస్తున్నాయి. కొంతమంది రైస్ మిల్లర్లు ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు సీఎంఆర్ (కస్టమర్ మిల్లింగ్ రైస్) ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సరఫరా చేస్తున్నారు. కాగా కొంతమంది మాత్రం సీజన్‌లో కొనుగోలు...

2 లో..

## ముందుకు సాగని వరి సాగు

- తక్కువ వర్షాపాతం నమోదు
- వెనక పట్టు పట్టిన వ్యవసాయ పనులు
- రైతు భరోసా సాయం కోసం ఎదురుచూపులు
- వరుణ దేవుడు కరుణించాలంటూ పూజలు



2 లో..



ప్రభాతవార్త, సూర్యాపేట:మృగశిర కార్తె ప్రవేశించి నెల రోజులు కావస్తుంది. వర్షాలు వెనక పట్టు పట్టడంతో రైతుల్లో ఆందోళన ప్రారంభమైంది. వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. వరుణ దేవుడు కరుణించాలంటూ పూజలు చేస్తున్నారు. నెలరోజుల కాలం వెనకకు పోవడంతో తమ పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలపై ఆధారపడి పంటల సాగు చేస్తున్న రైతులు దిక్కు తోచని స్థితిలో ఉండిపోయారు. వరి, కంది, పెసర, జొన్న, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ తదితర పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టారు. ఈ సంవత్సరం వర్షాలు ఆశాజనకంగా ఉంటాయని ప్రతి ఒక్కరూ ఊహించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలి

చిట్యాల, ప్రభాతవార్త: జాతీయ రహదారిపై నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తగు చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవర్ అన్నారు. గురువారం ఆయన స్థానిక స్టేషన్‌ని డిఎస్‌పి శివరామిరెడ్డితో కలిసి




ఎస్పీ శరత్‌చంద్ర పవర్ 16లో..

## దొడ్డి కొమురయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకం

తుంగతుర్తి, ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాటం తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, అతని జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకను పురస్కరించుకుని



16లో..

# ముందుకు సాగని వరి సాగు

మొదటి పేజీ తరువాయి

నెల రోజులుగా వర్షాలు మొహం చాటేయడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తక్కువ వర్షపాతం నమోదయింది. జూలై 1 నాటికి నల్లగొండ జిల్లాలో 83 మిల్లీమీటరలన వర్షపాతం నమోదయింది. సూర్యాపేట జిల్లాలో 96 మిల్లీమీటర్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 99 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు అయ్యింది ఆయా జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం వంటల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. ఎన్ని ఎకరాల్లో ఏ ఏ పంటలు సాగు చేయాలో ప్రకటించారు. వివిధ పంటలకు సంబంధించిన విత్తనాల ధరలను కూడా నిర్ణయించారు. నకిలీ విత్తనాలు అరికట్టడంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. విత్తనాలు అమ్మే దుకాణాలను పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా జూలై 1 నాటికి సూర్యాపేట జిల్లాలో అన్ని రకాల పంటలు 65,000 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు. నల్గొండ జిల్లాలో 2,92,000 ఎకరాల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,12,000 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. మృగశిర కార్తె ప్రవేశించినప్పటి నుంచి పెద్దగా వర్షాలు కురవకపోవడం రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. వేల రూపాయలు వెచ్చించి వ్యవసాయ బావులు, బోర్ల నిర్మాణం చేపట్టారు. పెట్టుబడి పెరుగుతుందని రైతులు భయపడకుండా వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. చెరువుల్లో కూడా ఆశించిన నీరు లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజ్‌కి చేరింది. ప్రస్తుతము ప్రాజెక్టులో 504 అడుగుల నీరు మాత్రమే ఉంది. ఎడమ కాల్వ కింద వానాకాలంలో వరినట్లు అదునులో వేసే పరిస్థితి కనిపించడం లేదు. ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నీటిమట్టం చేరితే తప్ప రైతులు నిర్దేశించిన ఎకరాల సాగు చేసే అవకాశం ఉంటుంది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వరి, పత్తి, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, కంది, పెసర తదితర పంటలు ఎక్కువగా సాగు చేస్తారు. ఈసారి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ పంటల సాగు విస్తీర్ణము పెరిగింది. అందుకు అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచారు. ధరలను నిర్ణయించి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము ధాన్యం మద్దతు ధరను పెంచిన సంగతి తెలిసిందే. వర్షాలను నమ్ముకుంటే ప్రయోజనం లేదని వేల రూపాయాలు హెచ్చించి బోర్లు, బావులు నిర్మిస్తున్నారు. వరి నాట్లు వేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సాగర్ ఎడుమ కాలువ కింద మాత్రం నీటి విడుదలకు ఎదురుచూస్తున్నారు. వరుణ దేవుడు కరుణించాలని పూజలు చేస్తున్నారు. జూన్ మాసంలో కురిసిన ఒకటి రెండు భారీ వర్షాలకు రైతులు దుక్కులు దున్నారు.. నారుమల్లు పోశారు. అదునులో నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. వర్షాలు లేకపోవడంతో వెనక పట్టు పట్టారు. మృగశిర కార్తె ప్రవేశించిన నెల రోజుల కాలంలో పరిస్థితులను గమనిస్తుంటే ఈ వానాకాలం వరితో పాటు ఇతర పంటల సాగు మరింత ఆలస్యం జరిగే అవకాశం కనిపిస్తుంది. శ్రీ వరి సాగు పద్ధతికి అలవాటు పడిన రైతులు కూడా వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఇది ఇలా ఉండగా రైతు భరోసా సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం సహకార సంఘాలలో రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. రైతులు తమకు తోచిన విధంగా సూచనలు, సలహాలు ఇస్తున్నారు. కొంతమంది రైతులు 5 ఎకరాల్లోపు వారికి, మరి కొంతమంది రైతులు 10 ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా ఆర్థిక సాయం అందజేయాలని సూచించారు.

ఇంతవరకు వానాకాలంకు సంబంధించి రైతు భరోసా ఆర్థిక సాయం రైతులకు అందలేదు. సొంతంగా పెట్టుబడులు పెట్టి రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్నారు. రైతుల అభిప్రాయ సేకరణ ముగిసి రైతు భరోసా సహాయం రైతుల ఖాతాల్లో జమ అయ్యేసరికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది. ప్రభుత్వము వెంటనే రైతుబంధు పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయాలని పలు రైతులు కోరుతున్నారు.

# సీఎంఆర్ లక్ష్యం ఇప్పట్లో నెరవేరేనా!

మొదటి పేజీ తరువాయి

కేంద్రాల ద్వారా దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి బియ్యాన్ని ఎగుమతి చేయాల్సింది పోయి నాంచుడి ధోరణి అవలంభిస్తున్నారు. క్వింటాల ధాన్యానికి 67 కిలోల సిఎంఆర్ ప్రభుత్వానికి ఎగుమతి ఎగుమతి చేయాల్సి ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2023 -2024 ఖరీఫ్ సీజన్‌లో 47, 2023 -2024 రబీ సీజన్‌లో 36 మిల్లులు ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నాయి. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు ఎగుమతి చేస్తే కొంతమంది మిల్లర్లు బియ్యాన్ని ప్రభుత్వానికి ఎగుమతి చేయకుండా నాంచుడి ధోరణి అవలంభిస్తుండడంతో అనేక అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలకు బలమైన అనుమానాలు తావిస్తున్నాయి. గుండాల మండలంలో ఓ రైస్ మిల్లు యజమాని ప్రభుత్వం నుంచి దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని మిల్లులో లేకుండా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసినట్లు జిల్లా ఉన్నతాధికారుల విచారణలో బహిర్గతం అయినట్లు సమాచారం. సదరు మిల్లు యజమాని సుమారుగా 4కోట్ల పైచిలుకు ధాన్యం దారి మళ్ళించారని సదరు మిల్లు యజమానిపై ఆర్ఆర్ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇదే తరహాలో జిల్లాలో కొంతమంది మిల్లులు అవలంభించారన్న ఆరోపణలు లేకపోలేదు. జిల్లా సివిల్‌సప్లై అధికారి, మేనేజర్‌లు ప్రత్యేక దృష్టి సారించి రైతులకు కోట్లాది రూపాయలు చెల్లించి దిగుమతి చేసుకున్న ధాన్యానికి సిఎంఆర్ బియ్యాన్ని ఎగుమతి చేయడానికి నిర్లక్ష్యం చూపుతున్న మిల్లర్లపై ప్రత్యేక దృష్టి సారించి బియ్యాన్ని ప్రభుత్వానికి సకాలంలో ఎగుమతి చేసేలా శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా కొంతమంది మిల్లర్లు తమ వ్యవహార శైలిని మార్చుకోకపోవడమే కాకుండా దిగుమతి చేసుకున్న ధాన్యానికి సీఎంఆర్ ఎగుమతి చేయడానికి తీవ్ర నిర్లక్ష్యం చూపుతుండడంతో కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యం దారిమళ్ళిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2023 - 2024 ఖరీఫ్ సీజన్‌లో 2,65,197 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, 2023 - 2024 రబీ సీజన్‌లో 2,67,000ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి ఖరీదు చేసి మిల్లర్లకు ఎగుమతి చేశారు. వీరి నుంచి ప్రస్తుతం 2023 -2024 ఎగుమతి చేసిన ధాన్యంలో కేవలం 1,77,682 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ మాత్రమే ప్రభుత్వానికి చేరింది. అలాగే 2023 -2024 రబీ సీజన్‌లో 1,78,890 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ప్రభుత్వానికి జూన్ 25 వరకు చేరినట్లు జిల్లా ఉన్నతాధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వాస్తంగా 2023 - 2024 ఖరీఫ్ సీజన్‌లో రూ.91,249 మెట్రిక్ టన్నుల, 2023 -2024 రబీ సీజన్‌లో 1,47,512 మెట్రిక్ టన్నుల కష్టం మిల్లింగ్ రైస్ ప్రభుత్వానికి రావాల్సి ఉన్నట్లు సమాచారం. కేవలం ఇప్పటి వరకు 2023 - 2024 ఖరీఫ్ సీజన్‌లో 49 శాతం, 2023 - 2024 రబీ సీజన్‌లో కేవలం 18 శాతం సీఎంఆర్ బియ్యాన్ని మిల్లర్లు ఎగుమతి చేసి నాంచుడి ధోరణి అవలంభిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్ ఎగుమతి చేయకపోవడమే కాకుండా ఇటీవల ఉమ్మడి జిల్లాకు చెందిన కొంతమంది రైస్ మిల్లర్లు అధికారుల దాడులను ఆపాలంటూ హై కోర్టును ఆశ్రయించడంతో చుక్కెదురైంది. ప్రభుత్వానికి ఇవ్వాల్సి న బియ్యాన్ని సకాలంలో ఎగుమతి చేయకపోతే రికవరీ యాక్ట్‌ను అమలు చేయడంతో పాటు అవసరం అనుకుంటే ఏసీబీ బృందాలను విచారణకు దించుతామని హెచ్చరిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జిల్లా అధికార యంత్రాంగం సైతం గత కొంతకాలంగా యాదాద్రి భువనగిరి జిల్లాను సీఎంఆర్ ఎగుమతి చేయడంలో రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిపి శభాష్ అనిపించుకున్నాయి. కాగా 2023 - 2024 ఖరీఫ్, రబీ పంట కాలంలో దిగుమతి చేసుకున్న దాన్యానికి కొంతమంది మిల్లర్లు సీఎంఆర్ ఇవ్వడానికి జరుపుతున్న జాప్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు శాఖ పరమైన చర్యలుతీసుకోవడానికి వెనకాడని పరిస్థితి జిల్లాలో కనిపిస్తుంది. ఇప్పటికైనా సీఎంఆర్ చేరవేయడంలో నిర్లక్ష్య ధోరణిని అవలంభించిన మిల్లర్లు ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోపు బియ్యాన్ని ఎగుమతి చేస్తారా, ఏసీబీ దాడులను ఎదుర్కొంటారా వేచిచూడాల్సి ందే.

# ఉపాధి హామీలో అవినీతి కహాని?

మొదటి పేజీ తరువాయి

వారం రోజుల్లో పెండింగ్ పనులను పూర్తి చేయిస్తానని, అవకతవకలు జరిగిన ఉపాధి హామీ డబ్బులను రికవరీ చేయిస్తానని ఎపీడీ నవీన్ కుమార్ సభాముఖంగా తెలిపారు. నెలలు గడుస్తున్న నేటీకి ఆ పనులు అసంపూర్తిగాను ఉన్నాయి.

### తూతూ మంత్రంగా అధికారుల ఎంక్వయిరీ

గత 12వ, 13వ విడత సామాజిక తనిఖీలలో వెలుగు చూసిన అంశాలపై వచ్చిన ఫిర్యాదుపై మార్చి 27, జూన్ 14 తేదీలలో రెండు దఫాలుగా డిఆర్డిఎ ఏపీడీ ఉపేందర్ రెడ్డి నల్గొండ క్లస్టర్, ఏపీడీ నరసింహారావు ఎంక్వయిరీ చేశారు. మండల ఉపాధి హామీ సిబ్బంది అరకొర పనులు చేసి మమ అనిపించారు. సకాలంలో పనులను పూర్తి చేయని సిబ్బందిపైన లక్షల రూపాయలు అవకతవకలకు పాల్పడిన వారిపై ఎంక్వైరీ చేసిన అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న మతలబు ఏమిటని ప్రజలు ఆలోచిస్తున్నారు.

### క్షేత్రస్థాయిలో ఇది పరిస్థితి

పనులు జరిగినట్లు అధికారుల దస్త్రాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి సంబంధించి బోర్డులు ఏర్పాటు చేశామని దస్త్రాల్లో రాయడం గమన్హారం. క్షేత్రస్థాయిలో పనులు చేసిన ప్రతి చోట నేమ్ బోర్డు పెట్టాలి. కానీ అవి ఎక్కడ కనిపించడం లేదు? అధికారులు సిబ్బంది కుమ్మక్కై బోర్డుల ఏర్పాటుకు సంబంధించిన సొమ్మును కాజేసినట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి. ఉపాధి హామీ పనుల్లోనూ కక్కుర్తి పరులు ఉండడంతో ఉన్నతాధికారుల కల్లుగప్పి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణ.

జిజిఐ(గుడ్ గవర్నెన్స్ ఆఫ్ ఇండియా) నాణ్యతగ పనులు, దస్త్రాలు సక్రమంగా ఉండాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయి. ఉపాధి హామీ పథకం కింద పాండ్లు, పొలాల చుట్టూ కందకాల తవ్వకాలు, పండ్ల తోటల పెంపకం, చెరువులు, కాలువలు, చెక్ డ్యామ్‌లలో పూడికతీత, రెండు గ్రామాలకు మధ్య మట్టి రోడ్డు, పొలాలకు వెళ్లే దారులు వంటి పనులు చేయాల్సి ఉంటుంది. ఆయా పనుల చోట్ల నాణ్యత, కూలీల వివరాలు దస్త్రాల్లో నమోదు చేస్తున్నారు. చేయని పనులను సైతం చేసినట్లు కాగితాలలో చేరుస్తున్నారని విశ్వసనీయ సమాచారం.

### బోర్డుల ఏర్పాటు ఇలా

ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులకు సంబంధించి ఆ ప్రాంతంలో ఏ మేరకు పనులు జరిగాయి. ఏ సంవత్సరం జరిగాయి అనే తదితర వివరాలు స్పష్టంగా ఉండే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఒక్కో బోర్డుకు 2 . 6 సైజు ఉన్న బోర్డుకు రూ.700(నామ ఫలక బండ), 3 . 4 రూ.1600(కాంక్రీట్‌తో కూడిన నామఫలకం) కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోంది. ఇక్కడ కూడా చేతివాటాలు ప్రదర్శిస్తున్నారని ఆరోపణ. నేమ్ బోర్డుల ఏర్పాటుకు సంబంధించిన ఖాతాలు ఏపీవో, ఈసీ, గ్రామ పంచాయతీకి సంబంధించిన ఎకౌంటులో డబ్బులు జమ అవుతుంది. ఇందులోను ఈసీ, ఏపీఓ జాయింట్ బ్యాంకు ఖాతా ఉంటుంంది. టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లతో కుమ్మక్కై బోర్డులకు సంబంధించిన సొమ్మును కాజేస్తున్నారని ఆరోపణలున్నాయి. మండలంలోని ఉపాధి హామీ పనులపై బహిరంగ విచారణ చేపట్టాం. పలు అంశాలకు సంబంధించి అన్ని బహిర్గతం చేశారు. పనులు చేయకపోయినా, బోర్డుల ఏర్పాటు లేకపోయినా, కూలీలకు డబ్బులు పడలేదన్న విషయాల్లో జనరల్ నోటీసులతో పాటు షోకాజ్ నోటీసులు జిల్లా అధికారుల నుండి సంబంధిత మండల సిబ్బందికి పంపించినట్లు సమాచారం.

జీవో నెంబర్ 98 ప్రకారం అవినీతి ఆరోపణలకు పాల్పడిన సిబ్బందికి ఒక అవకాశం కల్పిస్తాం. అంతకుమించితే చర్యలు తీసుకుంటామని చెప్తున్నారు. కానీ శాలిగౌరారం మండలంలో రెండు పర్యాయాలు ఎంక్వైరీ చేసినప్పటికీ అవకతవకలకు పాల్పడిన సిబ్బందిపైన నేటీకి చర్యలు లేవు. 2021 సంవత్సరం నుండి 2023 డిసెంబర్ నాటికి జరిగిన ఉపాధి హామీ పనులలో లక్షల రూపాయల ప్రభుత్వ ధనం లూటీ జరిగినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి విచారణ కమిటీని వేసి శాలిగౌరారం మండలంలో గత నాలుగు సంవత్సరాల కాలంలో జరిగిన ఉపాధి హామీ పనులపైన పూర్తి విచారణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పాలడుగు పెద్ద చెర్వు కత్వకు, మరమ్మతులు చేపట్టాలి: సీపీఎం




మోత్కూర్ ప్రభాతవార్త: పాలడుగు పెద్ద చెర్వు కత్వ, మరమ్మత్తులకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. చెర్వు కత్వకు, చిన్న చిన్న రంధ్రాలు పడి నీరు వృధాగా పోతుందని, ప్రభుత్వం నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాలని సీపీఎం పార్టీ పాలడుగు గ్రామ శాఖ ఆధ్వర్యంలో చెర్వు కత్వ వద్ద నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారిగా యాదయ్య నియామకం

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూరు మండలం ప్రత్యేక అధికారిగా పి.యాదయ్య నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికారిగా పనిచేస్తున్న పి.యాదయ్యను మోత్కూరు మండల ప్రత్యేక అధికారిగా పి.యాదయ్య గురువారం మండల కార్యాలయంలో బాధ్యత స్వీకరించారు.

# చౌటుప్పల్ మండలాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేశా





## : ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి

*చౌటుప్పల్, జూలై 4 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అధికారుల సమన్వయంతో పనిచేసినట్లు ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశం, పదవీ విరమణ సన్మాన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అందరి సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. అందరి సమన్వయం కరోనా కష్టకాలాన్ని ఎందుర్కోవడం జరిగిందన్నారు. కరోనా సమయంలో తాను మండల వ్యాప్తంగా తన సొంత నిధులతో నిత్యవసర సరుకులను అందజేయడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మండల అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడకుండా నిరంతరం అధికారులు, పాలకవర్గ సభ్యులు, ప్రజల సహకారంతో ముందుకు సాగామన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన ఎంపిటిసిలు మాట్లాడుతూ ఐదేళ్ల పాటు తాము నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కీలకంగా వ్యవహరించామని, తమకు అవకాశం కల్పించిన ప్రజలకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి, జెడ్పీటిసి, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలను పదువులురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, డిఓఎ శ్రీనివాస్, తహశీల్దార్ హరికృష్ణ, ఎంపిడిఓ సందీప్‌కుమార్, మాజీ ఎంపిపిలు, మాజీ జెడ్పీటిసిలు, మాజీ సర్పంచులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొని పదవి విరమణ పొందిన ఎంపిపి, జెడ్పీటిసి, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలను ఘనంగా సత్కరించారు.

# ప్రజలకు సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టం

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 4 ప్రభాతవార్త*

జుప్రజలకు ఐదేళ్ల పాటు సేవ చేసే అవకాశం లభించడం తమ పూర్వజన్మ సుకృతమని పలువురు ఎంపిటిసిలు అన్నారు. ఐదేళ్ల పాటు ఎంపిటిసిలుగా తాము సమర్థవంతంగా విధులు నిర్వహించామని పలువురు ఎంపిటిసిలు తెలిపారు. నారాయణపురం మండల స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన జైపాల్‌రెడ్డిని, మండల తహశీల్దార్ కృష్ణయ్యలను ఎంపిటిసిలు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దోనూరి శ్రావణి జైపాల్‌రెడ్డి, రాజు నాయక్, దోటి జంగయ్య, శివరాత్రి కవిత సాగర్, ఈసం యాదయ్య, గడ్డం పెంటయ్య, నర్రి నర్సింహా, మాజీ సర్పంచ దోనూరి జైపాల్‌రెడ్డి, కట్టెల భిక్షపతి తదితరులున్నారు.



### ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం

నారాయణపురం మండల ప్రత్యేక అధికారిగా ఎం.జైపాల్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ పి.జనార్ధన్‌రెడ్డి, బి.వెంకటేశం, టి.వెంకటేశ్వర్లు, వి.చంద్రశేఖర్‌రెడ్డి, పి.శ్రీనివాస్, సాయిరాంరెడ్డి, వినయ్, ఊషయ్య, దశరథ, రఫి, గంగారాం, సువర్ణ, ఎ.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేసి పేదలకు ఇవ్వాలి



*బీబీనగర్, జూలై 4 ప్రభాతవార్త*

బీబీనగర్ పట్టణంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయాలని, ప్రజా సమస్యలపై సిపిఎం జిల్లా పోరుబాటలో భాగంగా గురువారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లేకపోవడం, నిర్మాణం కూడా జాప్యం చేయడం ఇప్పటి వరకు బీబీనగర్ పట్టణ కేంద్రంలో 14 డబుల్ బెడ్ రూం ఇంటిని పేద ప్రజలకు కేటాయించిన వాటి నిర్మాణం పూర్తి కాక అర్హులు డబుల్ బెడ్ రూం ఇండ్లలోకి వెళ్లక ఇంకా కూడా నిరుపయోగంగా ఉన్నాయన్నారు. వాటిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలన్నారు. సిపిఎం మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, చంచల సురేందర్, కీమా నాయక్, కిషన్ కుమార్, ప్రవీణ్ తదితరులున్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

*బీబీనగర్, జూలై 4 ప్రభాతవార్త*

దేశ వ్యాప్తంగా మెడికల్ విద్యార్థులకు నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ, జాతీయ పరీక్షలను సమగ్రతను కాపాడాలని, కేంద్ర, రాష్ట్ర విద్యా సంస్థల్లో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ గురువారం విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సందెల రాజేష్ మాట్లాడుతూ వివిధ డిమాండ్లను ప్రకటిస్తూ ఎన్టీఎను రద్దు చేయాలని, నీట్, యూజిసి-నెట్, సిఎస్ఆర్. యూజిసి కంబైన్డ్ నెట్ అవకతవకలపై సుప్రీం కోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, కేంద్ర విద్యాశాఖా మంత్రి వెంటనే రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు లోకదాసు పవన్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు దేశం విజయ్, వంశీ, గౌతమ్, పవన్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

*చందంపేట,4జూలై,ప్రభాతవార్త :*



చందంపేట మండలంలో విద్యుత్‌షాక్‌కు గురై ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొమండ్ల అనిల్ (22) డిగ్రీ పూర్తి చేశాడు. వ్యవసాయంలో తన తండ్రికి తోడుగా ఉంటూ ఉంటూ ఉన్నాడు. ఈ క్రమంలో స్ప్రిన్లర్లు మారుస్తుండగా మోటారుకు కరెంట్ కేబుల్ వైర్ కట్ అయి ఉండటంతో వైర్‌కు విద్యుత్ సరఫరా అయి షాక్ తగిలి దూరంగా విసిరివేయడంతో స్పృహ కోల్పోయాడు. వెంటనే దేవరకొండ ఏరియా ఆరోగ్యకేంద్రానికి తరలించగా, వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం మృతుడిని స్వగ్రామానికి తరలించారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లల బరువు తీసేందుకు సహకరించాలి

*బీబీనగర్, జూలై 4 ప్రభాతవార్త*

అంగన్‌వాడి కేంద్రాల్లో ఆరేళ్ల లోపు పిల్లలకు జిల్లా అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీన బరువులు తీయనున్నట్లు అంగన్‌వాడి సూపర్‌వైజర్ కె.లలిత, కరుణలు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న 58 అంగన్‌వాడి కేంద్రాల్లో ఆరేళ్లలోపు పిల్లలందరికీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు ఆయా కేంద్రాల్లో టీచర్లు అందుబాటులో ఉంటారని, ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే పిల్లలు సైతం బరువు తూకం చేసుకోవాలన్నారు.

## కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 4 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షులు మంగ మల్లేశం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కొమురయ్య చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గనం అంజయ్య, కెవైసి మండల ప్రధాన కార్యదర్శి కొడూరి అశోక్, మంగ పర్వతాలు, బర్ల నరసింహా, చెరుకుపల్లి బీరయ్య, నరసింహా, నర్రి నర్సింహా, బీరయ్య, ఎల్లయ్య, లింగస్వామి, బర్ల శ్రీశైలం, ఎట్టయ్య, మల్లయ్య తదితరులున్నారు.

## పదెకరాల వరకు 'భరోసా' చాలు

*బీబీనగర్, జూలై 4 ప్రభాతవార్త*

పెట్టుబడి సహాకం కింద రైతులకు అందిస్తున్న నగదు ఉపయోగమే అయినప్పటికీ పదెకరాల లోపు వరకు పరిమితం చేయాలని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వం సూచనల సేకరణ కోసం ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. రైతు బంధు పథకంపై రైతుల అభిప్రాయాలను సేకరించారు. ఐదు ఎకరాల లోపు ఉండాలని, మరికొందరు పది ఎకరాల వరకు ఉండలాని అభిప్రాయ వ్యక్తం చేశారు. సేకరించిన అంశాలను ప్రభుత్వంకు విన్నవించనున్నట్లు జిల్లా సహకార అధికారిణి పి.నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, బద్దం అంజిరెడ్డి, పంజాల సత్తయ్య, సుర్కంటి బాల్‌రెడ్డి, బానోతు మధు, ఎ.శ్రీనివాస్, శివకుమార్, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్రంలో కోదాడ పురపాలక సంఘాన్ని అగ్ర స్థానంలో నిలుపుతాం

-అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

-కోదాడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మంత్రి ఉత్తమ్

కోదాడ ప్రభాతవార్త:

కోదాడ పురపాలక సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు తాము చేయవలసిన కార్యక్రమాలలో అలసత్వం వహిస్తే సహించేదే లేదని హెచ్చరించారు. పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే పద్మావతి ద్వారా తన దృష్టికి తేవాలన్నారు. జాతీయ రహదారిపై ఉన్న కోదాడ విద్యా, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తాము ఇద్దరం కట్టుబడి ఉన్నామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల మట్లాడుతూ.. కోదాడ మున్సిపాలిటీకి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గం ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్‌ను



ఘనంగా సన్మానించారు. మున్సిపల్ పరిధిలో నిర్మించనున్న షాదీ ఖానా స్థలాన్ని పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం పట్టణంలో రూ.19.60 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రామలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరన తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవో సిహెచ్.సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మున్సిపల్ కమీషనర్ రమాదేవి, వైస్ చైర్మణ్ కందుల కోటేశ్వరరావు, తహసిల్దార్ సాయి గౌడ్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు శంకుస్థాపన



అనంతగిరి ప్రభాతవార్త:

2016 అక్టోబర్ 11న దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ జిల్లాని మినహా మిగిలిన జిల్లాలను మండలాలను పునర్వ్యవస్థీకరించి అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పునర్వ్యవస్థీకరణలో భాగంగానే కోదాడ నియోజకవరగనంలో అనంతగిరి మండలం ఏర్పడింది. మండలంలో తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం పోలీస్ స్టేషన్‌లకు సొంత భవనాలు గత ప్రభుత్వం నిర్మించలేదు. జూలై 4న రూ.3కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన భవనాలకు తెలంగాణ పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ కాలంలో మండలాల విభజన జరిగిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. ఫ్రభుత్వం నూతన భవనాలు నిర్మానాలకు మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నట్లు దానిలో భాగంగానే మూడు కోట్ల రూపాయలతో ప్రభుత్వ భవనాలను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. త్వరగా భవన నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్‌కు సూచించారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవో సూర్యనారాయణ, ఏఎస్పీ నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు వీనేపల్లి చందర్రావు, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కొణతం ఉమా, బుర్రా పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటయ్య, డేగ కొండయ్య, ముసుకు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి సహకారంతో మండల అభివృద్ధి

-ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి

మునగాల ప్రభాతవార్త:

సమిష్టి సహాకారంతో అహర్నిశలు మండల అభివృద్ధి కోసం కృషి చేశానని ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పాల్గొన్న ఎలక బిందు నరేందర్ రెడ్డి దంపతుల్ని మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయా పార్టీల నాయకులు, అధికారులు ఘనంగా సత్కరించారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రజాప్రతినిధిగా తన ఉన్నతికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా జడ్పీటీసీ దేశి జ్యోతి స్టాలిన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్యలను, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచుల్ని, ఎంపీటీసీలను పూలమాల,



శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, చందా చంద్రయ్య, రామిరెడ్డి, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారిగా సతీష్ కుమార్

నడిగూడెం ప్రభాతవార్త:




నడిగూడెం మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా వి.సతీష్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఫారెస్ట్ అధికారిగా ఆయన పని చేస్తున్నారు. ఎంపీపీ పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనలో భాగంగా సతీష్ కుమార్‌ను మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎంపీఓ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుల పరామర్శ

నడిగూడెం ప్రభాతవార్త:

టీడీపీ మండల అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా గురువారం ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. త్వరగా కోలుకుని తిరరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. శ్రీనివాస్‌ను పరామర్శించిన వారిలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎస్‌కె.జహీర్, కార్యదర్శి దేవ రంగుల వీరన్న, నడిగూడెం, కే ఆర్సీపురం గ్రామ శాఖల అధ్యక్షులు సీతయ్య, చక్రాల పిచ్చయ్య, నాయకులు లింగస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎత్తిపోతల పనులు పూర్తి గావించాలి

నడిగూడెం ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్ 9 ఎత్తిపోతల పథకాల పనులు పూర్తిగావించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరు వెంకటరెడ్డి కోరారు. గురువారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి విన్నవించారు. స్పందించిన ఉత్తం సంబంధిత శాఖ ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నిర్దేశించిన ఎకరాలకు నీరంధక రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఎత్తిపోతల పథక మరమ్మతులు కూడా జరిపించాలని ఆదేశించారు. మరమ్మతులు పూర్తయితే రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి ఉత్తమ్‌కు వినతి

కోదాడ ప్రభాతవార్త:



చాలీ, చాలని వేతనాలతో అనేక ఏండ్లుగా దుర్భర జీవితం జీవిస్తున్నామని తమ సమస్యలను పరిష్కరిచి ఆదుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కోదాడ మున్సిపల్ కార్మికులు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ.. కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని, ప్రభుత్వం అందించే సంక్షేమా కార్యక్రమాల్లోనూ ప్రాధాన్యత కల్పించాలన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోమ్ము నాగేశ్వరరావు, కార్యదర్శి కుడుముల గోపి, ఉపాధ్యక్షులు యలమర్తి వెంకటేశ్వర్లు, మాతంగి నాగమణి, కుడుముల ధనమ్మ, బ్రహ్మం, మంగమ్మ, నాగరాజు, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ, అక్రమ అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు



**కోదాడ ప్రభాతవార్త:** జిల్లాలో స్కానింగ్ సెంటర్‌లో నిర్వాహకులు ఎవరైనా లింగ నిర్ధారణ, అక్రమ అబార్షన్లు చేస్తే కఠినమైన చర్యలు, క్రిమినల్ కేసులు పెడతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం హెచ్చరించారు. కలెక్టఋన ఆదేశానుసారము జిల్లాఓల అన్ని స్కానింగ్ సెంటర్లను త్ర్యేక బృందాలతో తనిఖీ చేస్తున్నట్లు, నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలో సత్య నర్సింగ్ హోమ్, దేవి డయాగ్నస్టిక్, స్కానింగ్ సెంటర్ తనిఖీ చేసి రికారుడ్లను పరిశీలించారు. నిర్వాహకులకు స్కానింగ్ సెంటర్ నిర్వహణపై అవగాహన కల్పించారు. అనుమతులు లేకుండా స్కాన్ మిన్ నిర్వహిస్తున్న అర్చన నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ ఎల్.భాస్కరరావు శేషు కుమారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలలో ప్రత్యేక బృందము డాక్టర్ పి.వెంకటరమణ, విస్తరణ, మీడియా అధికారి అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

# అందరికీ విద్య ,వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

నార్కట్‌పల్లి, జులై 4 ప్రభాతవార్త

పల్లె పల్లె కు విద్య , వైద్యం అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను, వైద్య సేవలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో కూడా మౌలిక వసతుల కల్పన మెరుగైన వైద్య సదుపాయాలను అందించడానికి తాను నిరంతరం కృషి చేస్తానని, అధికారులు, ప్రజానాయకులు ఎప్పటికప్పుడు తనకు తెలియజేస్తూండాలని ఆయన సూచించారు.అందుకు తగిన చర్యలు చేపట్టి అవసరమైన నిధులను సమకూర్చి చర్యలు చేపడతానని అన్నారు.కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా॥కె.కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఎల్.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా॥బి.అరుంధతి,



వైద్యాధికారి డా॥జి.రామకృష్ణ, స్థానిక తహశిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ ఉమేశ్ చారి, బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి,దూదిమెట్ల సత్తయ్య, స్థానిక నాయకులు, తాజా మాజి ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

చింతపల్లి,4జులై,ప్రభాతవార్త :



చింతపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటికి నలుగురు ఎంపికైనట్లు ఎంఈవో గురువారావు తెలిపారు. బుధవారం ప్రకటించిన బాసర త్రిబుల్ ఐటికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటేశ్వర నగర్ విద్యార్థులు రాజపని హర్షిత,సూరిగి సిద్దు, కుర్మేడు జడ్‌పిహెచ్‌ఎస్ నుండి గూటం శివప్రసాద్,గడియ గౌరారం నుండి శెట్టిమల్ల అంకిత ఎంపికైనట్లు తెలిపారు. ఉపాద్యాయుల కృషి ఫలితంగా ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.పట్టుదలతో చదివి త్రిపుల్ ఐటికి ఎంపిక కావడం పట్ల విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాలు, గ్రామస్తులు పలువురు అభినందించారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

నాగార్జునసాగర్, జూలై 04, ప్రభాతవార్త:




నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎన్ఎస్‌యూఐ తలపెట్టిన విద్యాసంస్థల బంద్ గురువారం విజయవంతమైంది. నీట్ నెట్ పరీక్ష పేపర్ల లీకేజీపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ అధ్వర్యంలో స్కూల్, కాలేజీలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ సమర్థంగా పరీక్షలు నిర్వహించలేని ఎన్టిఏను రద్దు చేయాలని వెంటనే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మనునాయర్, అభిషేక్, బాలాజీనాయక్, ఎర్రబోయిన సురేష్, షేక్ ఖాసీం, ధనుష్, వంశీ, సంయుత్, రహమత్, సాయికిరణ్‌రెడ్డి, మోహన్, ఇర్ఫాన్, శివ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థి మృతి పట్ల సమగ్రవిచారణ జరిపించాలి

**నార్కట్‌పల్లి, జులై 4 ప్రభాతవార్త** సాంఘీక సంక్షేమ వసతి గృహంలో విద్యనభ్యసించే ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి మెల్లం శ్యాం మృతి పట్ల అనేక అనుమానాలు ఉన్నాయని అతని మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలని కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి డిమాండ్ చేశారు.తల్లిదండ్రులకు ఎటువంటి సమాచారం అందించకుండా ఆస్పత్రికి తరలించడమేంటని ఆయన ప్రశ్నించారు.సాంఘీక సంక్షేమ హాస్టళ్ళంటే ప్రభుత్వాలకు ఎందుకంత నిర్లక్ష్యమని , కరెంటు , నీళ్ళు, పరిశుభ్రతగా చూడవలసిన బాధ్యత వార్డెన్లదేనని అన్నారు.త్వరలో అన్ని సాంఘీక సంక్షేమ హాస్టళ్ళలో సర్వే నిర్వహిస్తామని అన్నారు.మృతుని కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా , ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం , డబల్ బెడ్ రూం ఇల్లు నిర్మించి ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## మండల ప్రత్యేకాధికారిగా విజయేందర్‌రెడ్డి


కట్టంగూర్, జూలై 4,ప్రభాతవార్త



కట్టంగూర్ మండల ప్రత్యేక అధికారిగా గురువారం తిప్పన విజయేందం రెడ్డి స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పదవీబాధ్యతలు చేపట్టారు. కాగా విజయేందర్‌రెడ్డి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న విషయం విదితమే. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం బుధవారం ముగియడంతో ప్రభుత్వం నూతనంగా మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించిన విషయం విదితమే. అందులో భాగంగా మండలానికి నియామకమైన విజయేందర్‌రెడి పదవీబాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టిన ఆయనకు స్థానిక ఎంపిడిఓ పెరుమాండ్ల జ్ఞానప్రకాష్‌రావు, ఎంపిఓ సన్నీ అబ్రహం, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, ఎపిఓ కడియం రాంమోహన్, కార్యాలయ సిబ్బంది పాల్గొని స్వాగతం పలికారు.

## ఆలయ చైర్మన్ జెల్లా ముత్తిలింగయ్యకు ఘనసన్మానం

కట్టంగూర్, జూలై 4,ప్రభాతవార్త



కట్టంగూర్ ఎంపిపిగా నిన్న పదవీ విరమణ పొందిన శ్రీసాయి మణికంఠ స్వామి దేవాలయం చైర్మన్ జెల్లా ముత్తిలింగయ్యను గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కమిటీవారు శాలువా,పూలదండలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గుడిపాటి శివప్రసాద్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పాటు ఎంపిపిగా ఎంతో బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఎంతో పని ఒత్తిడి ఉన్నప్పటికీ దేవాలయానికి ముత్తిలింగయ్య గారు తన అమూల్యమైన సమయాన్ని కేటాయించి ఆలయాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనపై శ్రీసాయిమణికంఠస్వామి ఆశీస్సులు సర్వదా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోగుల నర్సింహగౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, ఆలయ పూజారి వంగూరి లక్ష్మయ్య(పూల గురుస్వామి), మిట్టపల్లి శివశంకర్, కడవేరు మల్లిఖార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

## దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

-ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



**నల్లగొండ అర్బన్,ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో యువత ప్రజా సమస్యలు పరిష్కారినికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తుమ్మల వీరారెడ్డి, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, పి.నర్సిరెడ్డి, వి.నారాయణరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, ఎన్.వెంకటరమణారెడ్డి, అనంతుల శంకరయ్య, బూతం అరుణ, సరోజ, కొండ వెంకన్న, బొల్లు రవింద్రకుమార్, మన్నెం బిక్షం, సైదాచారి, పప్పుల మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు నిర్మాణానికి భూసేకరణ

చింతపల్లి,4జులై,ప్రభాతవార్త :



ఆర్.విద్యాసాగర్‌రావు డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చింతపల్లి, మల్లారెడ్డిపల్లి ,నసర్లపల్లి గ్రామాలతో కలిసి ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ప్రాజెక్టు విస్తీర్ణం 1691 ఎకరాలు కాగా,మూడో విడతలో భాగంగా చింతపల్లి గ్రామానికి సంబందించి 428 ఎకరాల భూసేకరణకు ఇరిగేషన్ అధికారులు గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయం వద్ద రైతులకు సమావేశం ఏర్పాటు చేశారు. రైతులు తమ అభిప్రాయాలను తెలియజేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని వారు అన్నారు.2016లో ఇస్తామన్న 5.15 లక్షలు చెల్లించని రైతులకు మూడో విడతలో రైతులకు కేటాయించిన నిధుల ప్రకారం చెల్లించాలని అధికారులకు తెలిపారు.ఇప్పటి భూముల విలువ ప్రకారం ఎకరానికి 30లక్షలు, ఇంటి స్థలం,ఇంటిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రైతులు అధికారులకు తెలిపారు. ఈ నెల 30వ తారీఖు కలెక్టర్ సమక్షంలో మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేస్తామని రైతులకు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అశోక్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్‌లు శేఖర్‌రెడ్డి, శ్రీను,రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లింగస్వామికి నివాళులు అర్పించిన సత్తయ్య

**నార్కట్‌పల్లి, జులై 4 ప్రభాతవార్త** మండల కేంద్రానికి చెందిన కొప్పు లింగస్వామి అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మండల జామి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్.నివాళులు అర్పించిన వారిలో స్థానిక నాయకులు సట్టు సత్తయ్య, జెరిపోతుల భరత్, కొప్పు శ్రవణ్ కుమార్, జాల సైదులు, తెలుసూరి నరసింహ,ల ఇంగాల రమేశ్ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికునికి 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

...నూనె రామస్వామి

చందంపేట,4జూలై,ప్రభాతవార్త :

చందంపేట మండలంలో గాగిల్లాపురం గ్రామ పంచాయతీ కార్మికుడు వాటర్ మెన్ కూన సందీప్ బుధవారం సాయంత్రం బైక్ యాక్సిడెంట్‌లో చనిపోయాడు. ఆయన మృతదేహంపై ఏఐటియుసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికు లందరికీ ప్రమాదవశాత్తు చనిపోతే ఎలాంటి ఉద్యోగ భద్రత, ఎక్స్‌గ్రేషియా లేదని, ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీ కార్మికునికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఎక్స్‌గ్రేషియా 5లక్షలు ఇవ్వాలని ,వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు.కూన సందీప్ గ్రామ పంచాయతీ కార్మిక సంఘానికి తీరని లోటని, సంఘం చేసే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే వాడన్నారు. నివాళులర్పించినవారిలో ఏఐటియుసి డివిజన్



అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, మండల నాయకులు రామావత్ బోజ్యా ,నల్ల దేవరాజ్,నాగిళ్ల దేవయ్య, వెంకటమ్మ,కవిత,ఉలవడు నరసింహ, ఎర్ర అంజమ్మ, సుమిత్ర, అలివేలు, తదితరులు ఉన్నారు.




# బిజెవైఎం నాయకుల ముందస్తు అరెస్టు

చండూరు,4జూలై,ప్రభాతవార్త :




ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిరుద్యోగులకు అండగా జులై 5న బిజెవైఎం చేపడుతున్న చలో టిజిపిఎస్‌సి భవన్ కార్యక్రమానికి వెళ్లనున్న బిజెవైఎం నాయకులను గురువారం ముందస్తుగా చండూరు పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,బూతరాజు శ్రీహరి, బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శివ,బిజెవైఎం జిల్లా నాయకులు పేర్ల గణేష్,పేసర్ల హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# లాలు నాయక్ సేవలు చిరస్మరణీయం

..పేదల ప్రజల పక్షపాతి లాలు నాయక్

..మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

**చందంపేట,4జూలై,ప్రభాతవార్త :** లాలు నాయక్ చేసిన సేవలు చిరస్మరణీయం అని బిఆర్ఎస్‌పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం చందంపేట మండలం బిల్డింగ్ తండా వద్ద రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రమావత్ లాలు నాయక్ 4వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ పేదల ప్రజల పక్షపాతి లాలు నాయక్‌అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. లాలు నాయక్ కుటుంబానికి అండగా



ఉంటానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి బాణావత్ పద్మహన్మ నాయక్, మాజి జెడ్పీటిసిలు రమావత్ పవిత్ర బాలు నాయక్,మాజి రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజి వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, రమావత్ మోహన్ కృష్ణ,దస్రునాయక్, ఇద్దయ్య,బొడ్డుపల్లి కృష్ణ,శోభన్,గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విజయవంతం

చండూరు,4జూలై,ప్రభాతవార్త :



నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యుఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి ,రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ ,నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు.ఈ మేరకు ఎన్ఎస్‌యుఐ చండూరు పట్టణ అధ్యక్షులు సమీర్ ఆధ్వర్యంలో గురువారం చండూరు మున్సిపల్‌లో అన్ని స్కూల్స్,కాలేజీలు బంద్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు విష్ణు,ప్రవీణ్,తేజ,అలీమ్,సాయి,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

..రైతన్నల ఆత్మహత్యలు ఆపండి

..మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చందంపేట,4జూలై,ప్రభాతవార్త :** కాంగ్రెస్ సర్కారు వైఫల్యం వల్లే రైతు ఆత్మహత్యకు బలయ్యాడని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ ఆవేదన వ్యక్త చేశారు. ఉపాధిలేక ఆత్మహత్య చేసుకున్న పల్లె రైతు చందంపేట మండలం యాపాలబాయి తండాకు చెందిన కేతావత్ మంగ్య నాయక్ ఆత్మహత్య చేసుకోవడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం మృతుని కుటుంబాన్ని పరా మర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఆత్మహత్య కాదని ప్రభుత్వం చేసిన హత్య అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రైతులు పూర్తిగా సంక్షభంలో కూరుకు పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ హయాంలో అమలు చేసిన రైతుబంధు, రైతుభీమా పథకాలు రైతులను ఆదుకున్నాయని,నేడు వాటిని నిలిపివేయడంతో మరణమృదంగం మోగుతుందని ధ్వజమెత్తారు.ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ,తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక అధికారి నియామకం

చందంపేట,4జూలై,ప్రభాతవార్త :



మండల పరిషత్ అధ్యక్షుల పదవికాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం మండలంలో ప్రత్యేక అధికారులను నియమించింది. ఇందులో భాగంగా చందంపేట మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా నల్లగొండ జిల్లా భూగర్భజలాల అసిస్టెంట్ డైరెక్టర్ టి.సామ్యూల్ నియమితులయ్యారు. గురువారం ఆయన మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో లక్ష్మి,ఎపివో వరలక్ష్మి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూన ఎంకమ్మ మృతి బాధాకరం

..మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

..కంకణాల వెంకటరెడ్డి



**చింతపల్లి,4జూలై,ప్రభాతవార్త :** చింతపల్లి మండలం గొల్లపల్లి సమైక్య నగర్ కాలనీకి చెందిన కూన ఎంకమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి అన్నారు.గురువారం సమైక్య నగర్ వదనద ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కూన రవలయ్య, కూన యాదయ్య కూన కృష్ణయ్య,కూన సాయిలు, కూన జంగయ్య, కూన కాంతయ్య, నక్కమోని శ్రీను,చాట తిరుపతి,తదితరులు ఉన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ..మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**చందంపేట,4జూలై,ప్రభాతవార్త :**



మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన కూన సందీప్ ,చందంపేట గ్రామానికి చెందిన కోమల్ల అనిల్,పోల్య నాయక్ తండాకు చెందిన రమావత్ దూల్యా నాయక్,పోల్య నాయక్ తండాకు చెందిన బద్య నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం ఆయన మృతుల కుటుంబాలను పరామర్శించారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

చింతపల్లి,4జూలై,ప్రభాతవార్త :




మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కెజి నుండి పిజి వరకు విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషొద్దిన్ అన్నారు.నీట్,నెట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని ఇటీవల ఆమోదించిన నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కు తీసుకోవాలని పాఠశాలల మూసివేత ఆపేయాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని,నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని,పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్,రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని,ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు వలపోజు శివ,యండి జావీద్,సిహెచ్ ప్రవీణ్,ఎండి అష్రఫ్,తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల సమస్యలను పరిష్కరించాలని వినతి



**రామన్నపేట, జూలై4 ప్రభాతవార్త**

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ గురువారం హాండ్లూమ్ , టెక్స్‌టైల్ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశంకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల రుణాలను, వ్యక్తిగత రుణాలను మాఫీ చేయాలని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు 2లక్షల రుణమాఫీ చేస్తున్న విధంగా చేనేత సహకార సంఘాల, వ్యక్తిగత రుణాలను మాఫీ చేసి చేనేత రంగాన్ని కాపాడాలని కోరారు. చేనేత మిత్ర ద్వారా నూలు సబ్సిడికి సంబందించిన డబ్బులు గతంలోలాగా కాకుండా కార్మికులకు నేరుగా వారి అకౌంట్లలో కార్మికునికి 2000, హెల్పర్‌కు 1000 ఇచ్చే విధంగా గతంలో ఉన్న జీ.వోను పునరుద్దరించాలన్నారు. నేతన్న చేయూత విషయంలో త్రీనెలా త్రిఫ్ట్‌ఫండ్‌లో డబ్బులు వేస్తున్నారని, వారు వేసిన వెంటనే ప్రభుత్వం రెండురెట్లు పెంచి డబ్బులను జమచేయాలని, కానీ ప్రస్తుత ప్రభుత్వం చేయడంలేదని రాబోవు ఆగస్టు వరకు డబ్బులు జమచేయక 36నెలలు అవుతుందన్నారు. తిరిగి ఈ పథకం నడిపించుటకు ప్రభుత్వం చేనేతలకు సహకారం అందించాలని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ చేనేత భీమాను కొనసాగించాలని సూచించారు. చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు పెట్టాలని, గత ప్రభుత్వం రద్దు చేసిన టెస్కోను పునరుద్ధరించి చేనేత సంఘాలలో నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయాలని, ప్రస్తుతం సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని, వాటికనుగుణంగా నూతన షోరూంలను కూడా ఏర్పాటు చేసి తెలంగాణ చేనేత బ్రాండ్ ద్వారా వివిధ రాష్ట్రాలో కొనుగోళ్ళను ప్రోత్సహించి కార్మికులకు పెద్దఎత్తున పని కల్పించాలని తెలిపారు. చేనేత పనిలో ఉన్న ప్రతీ కార్మికునికి జియోట్యాగ్ వేయాలని, కార్మికులకు పావలావడ్డీ డబ్బులు ఇచ్చేలా గతంలో ఉన్న పథకాన్ని పునరుద్ధరించాలని ఎ.డికి విన్నవించినట్లు రాపోలు నర్సింహ తెలిపారు.

## పున:ప్రారంభమైన అమ్మనబోలు-రామన్నపేట బస్సు



**రామన్నపేట, జూలై4 ప్రభాతవార్త**

గత ఐదు సంవత్సరాలుగా రాకపోకలు బంద్ అయిన అమ్మనబోలు-రామన్నపేట బస్సు సేవలు గురువారం పున:ప్రారంభమైయ్యాయి. కుంకుడపాముల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రేస్ పార్టీ నాయకులు నల్ల వెంకట్‌రెడ్డి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విన్నవించగా సానుకూలంగా స్పందించిన మంత్రి నేటి నుండి ఉదయం 7గంటల నుండి అమ్మనబోలు మీదుగా ఎన్నారం, మునిపంపుల,దుబ్బాక నుండి రామన్నపేట వరకు ఈ బస్సు రాకపోకలు కొనసాగుతాయి ఈ సందర్భంగా నల్ల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కోమటిరెడ్డి రాష్ట్ర రవానాశాఖ మంత్రివిషయాన్ని ఫాక్స్ ద్వారా తెలియజేయగా వారు సంబందిత అధికారులను సమన్వయం చేస్తూ నల్లగొండ రీజనల్ మేనేజరుకు ఆదేశాలు జారీ చేయడంతో ఈ సమస్యకు పరిష్కారం అబించినట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు వెంకట్‌రెడ్డి ధన్యవాదాలు తెలపుతూ బస్సుతో పాటుగా డ్రైవర్ కండక్టర్‌లను గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించారు.

## పారిశుద్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

: మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, జులై 04, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పారిశుద్య కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వని దిక్కుమాలిన ప్రభుత్వం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. ఆయన చిట్యాలలో మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కరువై సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న గ్రామపంచాయతీలకు బ్లీచింగ్ సప్లై చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. విపరీతమైన పనిభారంతో గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎంపిడివోల వద్ద లాంగ్ లీవ్‌లకు అర్జీలు పెట్టుకున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలు నెరవేర్చాలని పారిశుద్య కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని లేనట్లయితే వారి పక్షాన పోరాటం చేయడం కోసం బిఆర్ఎస్ పార్టీ సిద్దంగా ఉంటుందనీ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, నాయకులు గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, కందాటి రమేష్‌రెడ్డి, కోనేటి ఎల్లయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల బంద్ విజయవంతం




**చిట్యాల రూరల్, జులై 04, ప్రభాతవార్త:**

నీట్ ప్రవేశ పరీక్షలలో జరిగిన అవతవకలపను నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐలతో పాటు పలు యుజన, విద్యార్థి సంఘాలు గురువారం తలపెట్టిన దేశవ్యాప్త బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా యువజన, విద్యార్థి సంఘాల నాయకులు చిట్యాల మండలంలోని వెలిమినేడు, గుండ్రాంపల్లి, ఏపూర్, పిట్టంపల్లి, చిన్నకాపర్తి, గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు వెళ్లి బంద్‌కు మద్దతు కోరగా విద్యార్థులందరూ తరగతులను బహిష్కరించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అవకతవకల వల్ల 24లక్షల మంది విద్యార్థులు నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ప్రవేశ పరీక్షలు నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. నేషనల్ టెస్టిర్ ఏజెన్సీని రద్దు చేయాలని, గతంలో మాదిరిగానే మెడికల్ అడ్మిషన్లు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతివ్వాలని తెలిపారు. విద్యార్థుల ఆందోళనపై ఉక్కుపాదం మెపుతున్నారే తప్ప బాధితకుల న్యాయం చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతొ వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ అన్నెబోయిన సూర్యతేజ, ఎన్ఎస్‌యూఐ నాయకులు నమ్ముల లోకేష్, కాలం గణేష్ యాదవ్, గోలి అరవింద్, అరూరి శివకుమార్, ఉమ్మెంతల శివప్రసాద్, దేశబోయిన లింగస్వామి, దూపని అజిత్‌కుమార్, చిన్నం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు కూరాకుల బాలు, గోలి సాయికిరణ్, జోగు గణేష్, ఆరూరి ప్రణీత్, దండు పవన్, గుర్రం అరుణ్‌కుమార్, కూరాకుల శివశంకర్, మారుపాకల అశోక్, బత్తుల వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిట్యాల, జులై 04, ప్రభాతవార్త:**



చిట్యాల మెకానిక్ యూనియన్ సభ్యులందరూ కలిసి చిట్యాలకు చెందిన తమతోటి మెకానిక్ ఎస్‌కె మొబిన్ కమాన్ కట్టాల మెకానిక్ ప్రమాదవశాత్తు ఇటీవల మరణించాడు. తోటి మెకానిక్‌లు అందరూ కలిసి మెకానిక్ అధ్యక్షుడు బషీర్ ఆధ్వర్యంలో ముబీన్ కుటుంబ సభ్యులకు రూ. 56,800 ఆర్థిక సహాయంగా అందించారు.

## సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి



**చిట్యాల, జులై 04, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ నాలుగో వార్డులో నెలకొన్న మౌలిక వసతుల కల్పనకు సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి హామీ ఇచ్చారు. 4వ వార్డులోని జమ్మి నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు గురువారం మున్సిపల్ చైర్మన్‌ని కలిశారు. వారికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ హామీ ఇచ్చారు.

## దేవరకొండ నుంచి యాదాద్రికి బస్సు సౌకర్యం కల్పించాలి

**చిట్యాల, జులై 04, ప్రభాతవార్త:**



దేవరకొండ నుంచి వయా మాల్, నాంపల్లి, చండూరు, మునుగోడు, తాళ్లవెల్లంల, చిట్యాల మీదుగా యాదాద్రి పుణ్యక్షేత్రానికి ఆర్టీసీ బస్సులు రెండు బస్సులు సౌకర్యం కల్పించాలని భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా నాయకులు చకిలం మెట్ల అశోక్ డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి ఏళ్లు గడుస్తున్నా తెలంగాణ రాష్ట్రం సాధించుకుఒని 10 సంవత్సరాలు గడిచినా నేటికి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించకపోవడం వల్లప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి



**చిట్యాల రూరల్, జులై 04, ప్రభాతవార్త:** ప్రజల సమస్యలు పరిష్క రించేందుకు అధికార యంత్రాంగం నిర్వహిస్తున్న ప్రజావాణి కారక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వట్టిమర్తి గ్రామ మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని వట్టిపర్తి గ్రామంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన గ్రామసమస్యలపై వినతి పత్రం అందజేశారు. గ్రామంలో దోమల మందు పిచికారి, రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోటి భాగ్యలక్ష్మి, వల్లపు భీమయ్య, సిరిపంగి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై అన్నదాతల అభిప్రాయాలు

## రైతు భరోసా పది ఎకరాలకు ఇవ్వాలి

### అభిప్రాయ సేకరణ చేపట్టిన అధికారులు



**చింతపల్లి,4జులై,ప్రభాతవార్త :** ప్రభుత్వం వ్యవసాయ పెట్టుబడి కోసం రైతులకు ఇచ్చే రైతు భరోసా 10 ఎకరాలకు పరిమితి విధించాలని పలువురు రైతులు సూచించారు.గురువారం రైతు బంధు,రైతు భరోసా పథకంపై ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు వారి భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఐటి చెల్లింపులతో నిమిత్తం లేకుండా పంట సాగు చేసే విస్తీర్ణానికి రైతుబంధు ఇవ్వాలని ,కేవలం 10 ఎకరాల లోపు ఉన్నవారికే వర్తింపజేయాలని అన్నారు. మద్దతు ధర ఇస్తే నిజమైన రైతుకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రైతు భరోసా ఇచ్చిమరోవైపు ఎరువులు యూరియా ధరలు పెంచుతున్నారని విమర్శించారు. రైతులు సేద్యం చేస్తున్న భూమికి మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని కోరారు.సాగు చేస్తున్న వ్యవసాయ భూములకే ఇవ్వాలని,ఖాళీగా ఉన్న భూములకు ఇవ్వవద్దని సూచించారు.రైతు భరోసా డబ్బులు జూన్ మొదటివారంలో అందేలా చూడాలని అన్నారు.రైతులను ఇబ్బంది పెట్టేలా ప్రభుత్వం వ్యవహరించవద్దని అన్నారు.తెల్లరేషన్ కార్డు ఉండాలని,ఐటి చెల్లించేవారికి,ఉద్యోగులకు ఇవ్వమని కొర్రీలు పెట్టవద్దని పలువురు రైతులు పేర్కొన్నారు.అధికారులు రైతులనుంచి సేకరించిన అభిప్రాయాలను అధికారులు,ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.రైతులందరికీ పంట సాయం అందజేసేనత పంటల సాగు పెరుగుతుందని, ప్రభుత్వం వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలక్ష్మి,మండల వ్యవసాయ అధికారిణి శ్రావణకుమారి, సిఈవో రాజశేఖర్‌రెడ్డి,సహాయ సంఘం సీనియర్ ఆడిటర్ శరత్‌కుమార్, నల్ల సుధాకర్‌రావు, వీరమల్ల శ్రీనివాస్, రమవత్ మధు, సిద్దగోని లక్ష్మమ్మ,రామరాజు, తిరుమని పాపయ్య, లక్ష్మయ్య, సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపిటిసి 1సదానందం, ఎంపిటిసి 2 అశోక్ వరలక్ష్మి, గోవింద్ రవికుమార్,ఏఈవోలు , రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐటీలో బాసర ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థిని ఉత్తమ ప్రతిభ

**హాలియా, ప్రభాతవార్త. జులై 4:**



ఐఐఐటీ బాసరలో హాలియా మున్సి పాలిటీలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన పాశం మనీషారెడ్డి ఉత్తమ ప్రతిభను కనబరిచి సీట్ సాధించినట్లు పాఠశాల చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఐఐఐటీలో సీట్ సాధించడంతో పాటు పదవ తరగతి ఫలితాల్లో 10కి 10 పాయింట్లు సాధించిన విద్యార్థినిపై మనీషాను ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి అద్భుతమైన విజయాలు సాధించడం పాఠశాలలో అందించే నాణ్యమైన విద్యకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం మండల ప్రత్యేక అధికారిగా డిఈఓ అశోక్

**నాగారం 04 ప్రభాతవార్త**



నాగారం మండల ఎంపిపి మరియు ఎంపిటిసిల పదవి కాలం జులై 3వ తేదిన ముగిసిపోవడంతో ప్రత్యేక అధికారుల పరిపాలనలో భాగంగా సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కుమార్ నాగారం మండల స్పెషల్ ఆఫీసర్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో గ్రామస్థాయి ప్రత్యేక అధికారులను సమన్వయపరిచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఓ ధార శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# పారిశుధ్యం ,ప్రజారోగ్యంపై దృష్టి సారించండి

## డిఎల్‌పివో రాఘవరావు

**త్రిపురారం,4జులై,ప్రభాతవార్త :** ప్రస్తుత వర్షాకాలం సీజన్ దృష్ట్యా గ్రామాలలో సీజనల్,అంటువ్యాధులు,విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుధ్యం,ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి మైనేని రాఘవరావు అన్నారు.జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించిన గ్రామస్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించారు.త్రిపురారం,అంజనపల్లి,నీలాయిగూడెం, సత్యనారాయణపురం గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సందర్శించి ధరకాస్తుల స్వీకరణను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారం కొరకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ,పంచాయతీ కార్యదర్శి అన్ని శాఖల సమన్వ సహకారంతో సమస్యలపై క్షేత్రస్థాయిలో వైద్యారోగ్య సిబ్బంది సమన్వయం చేసుకుంటే దోమల నివాణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడంతోపాటు మురుగు నీరు నిల్వ లేకుండా చూస్తారన్నారు.మంచినీటి పైపులైన్ల లీకేజి అరికట్టడంతోపాటు క్లోరినేషన్ , నీటి ట్యాంకులను శుభ్రం చేయడం తదితర పనులను ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులు ,ఎఎన్ఎంలు,ఆశావర్కర్లు విష జ్వరాల పట్ల అవగాహన కల్పిస్తారన్నారు. పంచాయతీ రాజ్ శాఖకు చెందిన ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే ఎక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా అందుబాటులోఉండి గ్రామస్థాయిలోఅన్ని శాఖలను సమన్వయం చేసుకుంటే పని చేయాలని, విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదాన్నరు. మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో ధరఖాస్తులు అందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపివో కోడిరెక్క రాజేందర్, ఏఈఉ గార్లపాటి వెంకటరెడ్డి, నాగేళ్ల రవీందర్‌రెడ్డి,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,వివి శాఖల సిబ్బంది ,పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**డిండి, జులై 4,ప్రభాతవార్త**

బీజేపీ పాలిత రాష్ట్రాలలో పేపర్ లీకులు జరుగుతున్న నరేంద్రమోదీ మోదీ స్పందించపోవడం అప్రజాస్వామికమని పలువురు విద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు.పేపర్ లీకుల కారణంగా దేశ ప్రతిష్ట మసకబారుతున్నదని నిరసిస్తూ గురువారం తలపెట్టిన విద్యాసంస్థలను మూసివేయించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీలు భారతదేశంలో సాధారణమయ్యాయని,పోటీపరీక్షల నిర్వహణలో టెస్టింగ్ ఏజెన్సీలు విఫలమయ్యాయని, ఈవిషయాలపై స్పందించాల్సిన దేశ ప్రధాని మౌనంగా ఉండడాన్ని చూస్తే, లీకేజీలు జరుగుతున్న రాష్ట్రాలు అన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలేనని అందుకే మోదీ మౌనంగా వుంటున్నారని, పేపర్ లీకేజీలకు బీజేపీ నేతలు కారణమనే అనుమానాలు తమకు ఉత్పన్నమౌతున్నాయని వారు ఉద్ఘటించారు.

నీట్ సమస్యపై సీబీఐ దర్యాప్తు సరిగ్గా జరగడం లేదని,సీబీఐ పై తమకు నమ్మకం లేదని వారు ఆరోపించారు. సుప్రీం కోర్ట్ సిట్టింగ్ న్యాయమూర్తి సమక్షంలో విచారణ జరిపించాలని, 24లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా నీట్ బాధిత విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయకుంటే భవిష్యత్ ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

నీట్ పరీక్ష నిర్వహించే అధికారాలు రాష్ట్రాలకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, విద్యార్థి సంఘాల నాయకులు సురిగి విజయ్‌కుమార్, ఎం.డి.మహమూద్, కె.అజయ్, భాను అనిల్, సైదులు, శ్రీకాంత్, సిద్దూ, అరవింద్, బన్నీ, గణేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవ చేస్తేనే గుర్తింపు ఉంటుంది: ఎమ్మెల్యే బాలునాయక్



**కొండమల్లేపల్లి, జులై 4 ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మాంగళ్య ఏసీ ఫంక్షన్ హాల్‌లో గురువారం కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టీయుడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ ఆలీ, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, జడ్పీసీఈవో ప్రేమ్‌కరణ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ నేడు ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరుపుకుంటున్న ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, జడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఇతర ఎంపీటీసీలు కొండమల్లేపల్లి మండలానికి వారు చేసిన అద్భుత ప్రజా సేవలను కొనియాడారు. మండల అభివృద్ధికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కలిసికట్టుగా అందరం మండల అభివృద్ధిలో పాల్పంచుకున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో ప్రేమ్‌కరణ్ రెడ్డి, డీఎస్పీ గిరిబాబు, సీఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, టీజీవీసీ ఎడీఎస్ డీఈ విద్యాసాగర్, తహసీల్దార్ అనురాధ, ఎంపీడీవోలు రాంరెడ్డి, బాలరాజ్‌రెడ్డి, ఆర్ఐ శ్యాంసుందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా, నాయిని మాదవరెడ్డి, ఎంఏ సిరాజ్‌ఖాన్, రమావత్ లక్కీదాస్ నాయక్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, కొర్ర రాంసింగ్, గంధం సురేష్, ఏఓ వెంకన్న, ఏఈవో సురేష్, ఈవో వీరబాబు, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీ, మండల ఉన్నతాధికారులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ, నీట్ విద్యా విధానంపై అవగాహన సదస్సు

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్‌లో ఐఐటీ, నీట్, విద్యా విధానంపై గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన డాక్టర్ కూర రామ్మోహన్ రెడ్డి(మాజీ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యులు తెలంగాణ) మాట్లాడుతూ.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఐఐటీ, నీట్ శిక్షన సంస్థ ప్రారంభించి మూడవ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంలో విజ్ఞాన్ హై స్కూల్ యాజమాన్యాన్ని, అధ్యాపకులను అభినందిస్తూ, విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడంలో మీ పాత్ర కీలకమైందని అన్నారు. మారుతున్న విద్యా విధానంలో భాగంగా విషయ పరిజ్ఞానంలో మెలికలను వివరిస్తూ ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను గమనించి, వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ప్రోత్సహించాలని అధ్యాపకులను కోరారు. ఈ సంస్థ అభివృద్ధి కోసం అన్ని వేళలా సలహాలు, సూచనలు అందించేందుకు తమ కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. మా ఆహ్వానాన్ని మన్నించి ఈ అవగాహన సదస్సుకు విచ్చేసి అధ్యాపకులకు సలహాలు, సూచనలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



# అర్హులకు కొత్త రేషన్‌కార్డులు ఇస్తాం - మంత్రి ఉత్తమ్

## 31 వేల కోట్లతో రుణమాఫి.. నియోజకవర్గంలో మంత్రి సుడిగాలి పర్యటన





**హుజుర్‌నగర్ జూలై 4 ప్రభాతవార్త**
అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు అందిస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. హుజుర్‌నగర్ నియోజకవర్గంలో గురువారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు. మేళ్లచెర్వు,పాలకవీడు మండలాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. హుజుర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అర్హులందరికి కొత్త రేషన్‌కార్డులను త్వరలోనే మంజూరు చేస్తామని తెలిపారు. వచ్చే నెలలో 31వేల కోట్లతో రైతులకు రుణమాఫి చేస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నాం హుజుర్‌నగర్‌లో ప్రారంభమైన ఆయన పర్యటన నేరేడుచర్లలో రాత్రి 8గంటలకు ముగిసింది. మొదట హుజుర్‌నగర్‌లో రామస్వామి గుట్ట వద్ద క్రిస్టియన్ శ్మశానవాటిక పనులను ఆయన పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మేళ్లచెర్వు మండలంలోని శివాలయంలో 55లక్షలతో రాజ గోపురానికి ఆయన శంకుస్థాపన చేశారు. దీంతో పాటు కోటి 50లక్షలతో నిర్మిస్తున్న ముస్లిం కమ్యూనిటీ హాల్ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం తిరిగి హుజుర్‌నగర్‌కు చేరుకున్నారు. హుజుర్‌నగర్ మున్సిపాలిటీ టియుఎఫ్ఐడిసి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. దీంతో పాటు మున్సిఫల్ కార్యాలయంలో ఎన్‌ఏసి ఆధ్వర్యంలో 2లక్షల10వేల విలువ గల కుట్టు మిషన్లను 30మంది మహిళలకు మంత్రి ఉత్తమ్ అందచేశారు. సాయంత్రం 6గంటలకు పాలకవీడు మండలానికి మంత్రి ఉత్తమ్ చేరుకున్నారు. పాలకవీడు మండల కేంద్రంలో కోటి రూపాయలతో చేపడుతున్న ఎంపిడివో, తహసిల్దార్ కార్యాలయాల నిర్మాణపు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. కోటి 43 లక్షలతో ప్రభుత్వ ఆసుపత్రి, 9కోట్లతో పాలకవీడు నుంచి అలింగాపురం వరకు, 2కోట్ల 50 లక్షలతో చెరువుతండా నుంచి దేవల తండా వరకు రోడ్డు నిర్మాణపు పనులకు మంత్రి ఉత్తమ్ శంకుస్థాపనలు చేశారు. పాలకవీడు నుంచి నేరేడుచర్ల మున్సిపాలిటీకి చేరుకుని అక్కడ సమీక్ష సమావేశం నిర్వహించటంతో మంత్రి పర్యటన ముగిసింది. కొత్తగా ఏర్పడ్డ పాలకవీడు మండలానికి ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆద్యంతం హడావడిగా సాగిన మంత్రి ఉత్తమ్ పర్యటన విజయవంతంగా ముగిసింది. మంత్రి వెంట సంబంధిత శాఖల అధికారులతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, హుజుర్‌నగర్ ఆర్డీవో, సిఐ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ




**నాగార్జునసాగర్, జూలై 04, ప్రభాతవార్త:**
నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో ప్రజావాణి కార్యక్రమం ప్రతి గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నాం 12 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని అధికారులు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ప్రారంభించిన కౌన్సిలర్లు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను వార్డు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల నుంచి వినతిపత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజావాణిజ వార్డు స్థాయి ప్రభుత్వ సేవల వేదికగా ఉంటుందని అన్నారు. మన వార్డులోనే పరిష్కరించుకుందాం దిశగా ప్రజావాణిజలో దరఖాస్తులు చేసుకునేవి ఇవేవానేవి వార్డు పారిధ్యం, మురుగునీరు, నీటి నిర్వాహణ, మంచినీటి సరఫరా, వీధి దీపాల సమస్యలు, ఇంటి నిర్మాణాలు, అనుమతులు, గర్భిణీ స్త్రీల అరోగ్య సమస్యలు, ప్రసవ సేవలు, శిశు అరోగ్య సమస్యలు, అంటు వ్యాధుల నివారణ, సాధారణ వ్యాధుల చికిత్స సహాయం, అత్యవసర వైద్య సేవలు, ప్రభుత్వ వైద్యం, గృహ జ్యోతి పథకం, మహాలక్ష్మి గ్యాస్, సబ్సిడీ పథకం సమస్యలు, అరోగ్యశ్రీ పథకం తదితర సమస్యలను ప్రజావాణిజ ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# మహిళలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**నార్కట్‌పల్లి, జులై 4 ప్రభాతవార్త**
తెలంగాణలో అధికారంలోకి వచ్చిన ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, అందుకే మహిళలకు ప్రత్యేక పథకాలను ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ,షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డ్డితో కలిసి ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు.మొత్తం 55 మంది లబ్దిదారులకు మండల ప్రాదేశిక సభ్యులతో కలిసి చెక్కులనను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం అమలు చేసి మహిళల పట్ల తమకున్న నిబద్ధతను చాటుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, ఎంఆర్ఓ ఎల్.వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ కె.ఉమేశ్, ఆర్ఐ తరుణ్, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసిలు, అధికారులు ప్రజాప్రతినిధులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శలో పూర్తికాని వంటగది...

### ఆరుబయటే వంటలు,ఇబ్బందులు పడుతున్న భోజన ఏజెన్సీలు
### కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఆరేండ్లుగా ఇదే పరిస్థితి
### నిధులు ఉన్నా అసంపూర్తిగా మిగిలిన వంటశాల
### మద్యాహ్న భోజన సమయంలో ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు



**పెన్‌పహాడ్,4జులై,ప్రభాతవార్త :**
మండలంలోని అనాజిపురం ఆదర్శపాఠశాలలో ఆరు సంవత్సరాల క్రితం నిధులు మంజూరు అయినా వంటగది నిర్మాణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పూర్తికాక ఏజెన్సీలు,విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.వివరాల్లోకి వెళితే 2018-19 సంవత్సరంలో పాఠశాల వంటగది నిర్మాణానికి సిడిపి నిధులనుండి 5 లక్షల రూపాయలు మంజూరు కాగా,నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ 6 సంవత్సరాలనుండి పూర్తి చేయకుండా నిర్లక్ష్యంవహించడంతో అసంపూర్తిగా నిలిచిపోయింది.వంటగది లేకపోవడంతో విద్యార్థులకోసం భోజనాలు వండే ఏజెన్సీలు ఆరుబయటే వంటలు చేస్తూ గాలికి ,ఎండకు ,వానకు దుమ్ముధూళికి వంట చేయడంతో మంట సరిగా రాక అన్నం గింజలుగా,లేదా మెత్తగా మారే పరిస్థితి ఉందని, ఉడికి ఉడకని వంటలను విద్యార్థులకు వడ్డించాల్సి వస్తుందని వాపోయారు.వంటసామాగ్రి నిల్వ చేయడానికి సరైన వసతి లేదని,అదేవిదండా మద్యాహ్నాం భోజనం చేస్తున్న విద్యార్థులు చెట్లకిందే నిలబడి తినడంతో ఎండకు,వానకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు కాంట్రాక్టర్‌ను అడిగినా పట్టించుకోవడంలేదని,దీనిపై గత సంవత్సరం క్రితమే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే ఆనాటి కలెక్టర్ విద్యాశాఖ డిఈవోకి వంటశాల పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయగా, ఆయన స్థానిక ప్రిన్సిపాల్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.కాంట్రాక్టర్ ఆనాటి అధికార పార్టీ నాయకుడు కావడంతో పట్టించుకోకుండా వంటగది పూర్తి చేయకపోతే వీరంతా ఏంచేస్తారని,భోజన ఏజెన్సీలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆనాటి పంచాయతీ రాజ్ ఏఈని వివరణ కోరగా,వంటగది నిర్మాణానికి 6సంవత్సరాల క్రితమే నిధులు మంజరైనప్పటికీ ఇంతవరకు పూర్తి చేయకపోవడంతో ఎంబిల మీద సంతకాలు కూడా చేయలేదని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించినా ఆయన నిర్లక్ష్యంవల్లే ఇంతవరకు పూర్తి కాలేదని తెలిపారు.భోజన ఏజెన్సీలు,విద్యార్థులు ఇన్ని ఇబ్బందులకు గురవుతున్నా వంటగది పూర్తి చేయని కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకొని వంటగది నిర్మాణం పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలని భోజన ఏజెన్సీలు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు కోరుతున్నారు.

**వంటగది నిర్మాణం పూర్తి చేయాలి: భోజన ఏజెన్సీ సభ్యురాలు లక్కపాక నవిత**



గత ఆరేళ్ల క్రితం వంటగది నిర్మాణం చేపట్టి ఇంతవరకు పూర్తి చేయకపోవడం ధారుణంగా ఉందని,వెంటనే పూర్తి చేసి తమకు అందుబాటులోకి తీసుకురావాలి. వంటగది పూర్తి కాకపోవడంతో ఆరుబయట వంటలు చేస్తూ ఇబ్బందులు పడుతున్నాము.వంట సామాగ్రి దాచుకోవడానికి గది లేకపోవడంతో ఆ సామాగ్రికి కాపాలా ఉండాల్సి వస్తోంది. వంటగది నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి




**ఆలేరు ప్రభాతవార్త:**
కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని పిడిఎస్‌యు-పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో మూసి వేయడం సందర్భంగా పిడిఎస్‌యు, పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మెడికల్ విద్యార్థులకు నిర్వహించే ప్రవేశ పరీక్షలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ, జాతీయ పరీక్షల సమగ్రతను కాపాడాల,ఇ కేంద్ర రాష్ట్ర విద్యాసంస్థలలో సమస్యలు ఎన్టీఏను రద్దు చేయాలని, నీట, యూజీసీ-నెట్, సీఎస్ఆర్ యూజీసీ కంబైన్డ్ నెట్ అవకతవకలపై సుప్రీం కోర్టు జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆలేరు మండలంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శారాజిపేట టంగుటూరు కొల్లూరులో కూడా పాఠశాలలు బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ః మండల సహాయ కార్యదర్శి కంతి విక్రమ్, మండల ఉపాధ్యక్షులు కాముని ప్రణయ్, ఎన్ఎస్‌యుఐ మండల టౌన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, కుండే శివకుమార్, ఎస్ఎఫ్ఐ సభ్యులు చింతకింది మల్లికార్జున్, జే.సందీప్, సి.సిద్ధార్థ, కే.చందు, జె.సంతోష్, పిడిఎస్‌యు నాయకులు విక్రమ్, కార్తీక్, రమేష్, బాలు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల లావణ్య అన్నారు. గురువారం రాష్ట్ర మహిళా మోర్చా పిలుపుమేరకు తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మండల ఉపాధ్యక్షురాలు గోనె స్వరూప, యువ మోర్చా జిల్లా కార్యదర్శి మేకల పాండు, బీజేపీ మండల



కార్యదర్శి ఏలగల భాను, మండల అధికార ప్రతినిధి కందుకూరి వేణు, మండల కార్యవర్గ సభ్యులు పిడుగు లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి బానోతు శ్రీకాంత్ నాయక్, మోత్కుపల్లి బిక్షపతి, బద్రు నాయక్, స్వామి నాయక్, తోడేటి జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### -మిర్యాలగూడలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

మిర్యాలగూడ, జూలై 4 (ప్రభాతవార్త)



పేపర్ లీకేజికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలనిఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అరిఫ్‌లు పేర్కొన్నారు. గురువారంఅఖిలభారత విద్యా సంస్థల బంద్ పిలుపు మేరకు పట్టణంలోని కేజీటూ పిజి విద్యా సంస్థలు స్వచ్ఛందంగాబంద్ పాటించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యనందించడంలోదూరం చేస్తుందని, నీట్ పేపర్స్ లీకేజి వ్యవహారంలో బిజెపి ప్రజాప్రతినిధుల హస్తం ఉందని, అందుకే విచారణ చేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బకాయిలో ఉన్న 7900 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయంబర్స్ వెంటనే విడుదలచేయాలని డిమాండ్ చేశారు. నీట్ కుంభకోణంపై దేశ ప్రధాని మౌనం వీడాలని, సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలన్నారు. అనంతరంలో పట్టణంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వదూద్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగన్, సుమాన్, వంశీ, మనీ, ప్రసన్న, అనిల్, నగపుష్ప, రోమాన్, ఉపేందర్, సూర్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

### -మండల ప్రత్యేకాధికారి వెంకటరెడ్డి

మిర్యాలగూడ, జూలై 4 (ప్రభాతవార్త)



ప్రభుత్వ ప్రాధమ్యాలను గుర్తించి అందరి సహకారంతో మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు,మండల పరిషత్ ప్రత్యేకాధికారి జులకంటి వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ పాలకమండలి కాలపరిమితి ముగియడంతో ప్రభుత్వం మండల పరిషత్ ప్రత్యేక అధికారులను నియమించింది. అందులో భాగంగానే మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా నియమితులైన ఆయన ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయ సహకారంతో ప్రజావాణి సమస్యల పరిష్కారంతో పాటు ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్యం, మంచినీటి సరఫరా, సీజనల్‌వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించినట్ల ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులుగా స్థానికంగా అందుబాటులో ఉంటూ పారిశుద్ధ్య సిబ్బంది, అన్ని శాఖల గ్రామస్థాయిఅధికారులు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వారి పరిధిలో పరిష్కారం కాని సమస్యలుంటేతమ దృష్టికి తీసుకరావాలని, వాటిని ప్రజా భాగస్వామ్యంతో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిష్కారమయ్యేలా చూస్తానన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషగిరిశర్మ, సీనియర్‌అసిస్టెంట్ భరద్వాజ్, ఎపిఓ కళావతి,జూనియర్‌అసిస్టెంట్ ఫేరోజ్, సిబ్బంది మణి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ రేసులో అనూష

మిర్యాలగూడ, జూలై 4 (ప్రభాతవార్త)



ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే అత్యధిక ఆదాయ వనరులు గల మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవికి ఆశావాహుల పోటీ రోజు రోజు పెరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికార్ని హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీఅదే ఊపులో పార్లమెంట్ ఎన్నికల్లో సైతం తన సత్తాను చాటింది. ప్రధానంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోసామాజిక సేవకుడు బిఎల్ఆర్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ క్యాడర్ నియమిత పదవుల్లో తమకు అవకాశం దక్కుతుందని, అందులో భాగంగానే ఆయన ప్రధాన అనుచరుడిగా పేరు ఉన్న మిర్యాలగూడమండలం కిష్టాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి కుటుంబం మార్కెట్‌కమిటీ పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. పదవి రేసులో శంకర్‌రెడ్డి సతీమణి సారెడ్డి అనూష పేరు ప్రముఖంగావినవస్తున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. మిర్యాలగూడ మండలంలోని పార్టీ పటిష్టతకు ఎమ్మెల్యే గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించిన శంకర్‌రెడ్డి కుటుంబానికి మార్కెట్ చైర్మన్ పదవి దాదాపు ఖరారైనట్లు తెలిసింది.వివాద రహితుడిగా అందరిని కలుపుకొని పోయే సౌమ్యుడైన శంకర్‌రెడ్డి కుటుంబానికి మార్కెట్ కమిటి పదవి ఇస్తేనియోజకవర్గంలోనే కాంగ్రెస్ పార్టీ సత్తాను స్థానిక ఎన్నికల్లో చాటేందుకు ఆయన కృషి చేస్తారని బలమైన వాదనలు వినవస్తున్నాయి. రైతు కుటుంబంలో జన్మించిన శంకర్‌రెడ్డి రైతుల సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉండడంతో మార్కెట్ కమిటి సర్వతోముఖాభివృద్దికి కృషి చేస్తారని పలువురు పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.సామాజిక సమీకరణాల నేపథ్యంలో బలమైన క్యాడర్ గల శంకర్‌రెడ్డి కుటుంబం అన్ని విధాల మార్కెట్ పదవికిఅర్హులని పలువురు పేర్కొంటున్నారు.

# ఎంపీపీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీలను సన్మానించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి (ప్రభాతవార్త):

తిరుమలగిరి మండలంలో ఎంపీపీ, జెడ్పిటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీఓ లాజర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక జ్ఞాపికలు, శాలువాలు, పూలామాలలతో సత్కరించి ప్రశంసించారు. ఐదేళ్లపాటు ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని, మునుముందు కూడా మంచి కార్యక్రమాలు చేసి మళ్లీ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ఇలాంటి అవకాశాలు అందరికీ రావని, కొందరికి మాత్రమే వస్తాయని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ జమిరాల్ ప్రవీణ్, రంగమ్మ, వైఎస్సీపీ ఎంపీఓ మారయ్య, రాజకీయ పార్టీల నాయకులు, అన్ని పార్టీల పెద్దలు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరేష్, సుంకర జనార్దన్, కందుకూరు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పేరాల వీరేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# ముందస్తు అరెస్టులు హేయమైన చర్య

### ఎండి షోయబ్

మిర్యాలగూడ, జూలై 4 (ప్రభాతవార్త)



ఈనెల 5న జరిగే నిరుద్యోగ జేఏసి ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్ట్ చేయడంహేయమైన చర్య అని బిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ గురువారం అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రానప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాయమాటలు చెప్పి నేడు రాష్ట్రంలోఅధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ తక్షణమే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్ట్ చేసి ఉద్యమాన్నిఅపలేరని హెచ్చరించారు. ముందస్తుగా మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున అరెస్ట్ చేసి సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్‌నాయుడు, శ్రీకాంత్, దత్తు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలి

తిరుమలగిరి (ప్రభాతవార్త):

నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేసి, పేపర్ లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం భారత్ బంద్‌లో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రం పీడీఎస్‌యు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ మాట్లాడుతూ.. నీట్ గతంలో నిర్వహించిన పరీక్షను రద్దుచేసి అభ్యర్థులకు న్యాయం చేసి నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల సుధాకర్, మండడి శ్రీధర్, బొల్క పవన్, అఖిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి

తిరుమలగిరి (ప్రభాతవార్త):



తిరుమలగిరి మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి జీఎంపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, యాదవ నవనిర్మాణ సమితి రాష్ట్ర నాయకులు బుక్క రాజు తిరుపతి, కడారి లింగయ్య, పానగంటి శీను, చేను శ్రీనివాసు, నలుగురి రమేష్, పత్తి పురం యాదగిరి, సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్, చిత్తలూరి సోమయ్య, పులిమామిడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# నీట్ స్కామ్‌పై సమగ్ర విచారణ జరిపించాలి




**మోతె,4జులై,ప్రభాతవార్త :**

నీట్ స్కామ్‌పై సమగ్ర విచారణ జరిపించాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవరాజు డిమాండ్ చేశారు. గురువారం విద్యాసంస్థల భారత్ బంద్‌లో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక పాఠశాలను బంద్ చేసి మాట్లాడారు.నీట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన 24 లక్షల మంది అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలని, దేశంలో ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆపాలని,ప్రైవేట్ కార్పోరేట్ ఫీజులను నియంత్రించాలని,నూతన విద్యావిధానాన్ని రద్దు చేసి, నారాయణ,శ్రీ చైతన్యలాంటి పెద్ద విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు.ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి దానికి అనుబంద వసతి గృహాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని,విద్యార్థులకు అనుగుణంగా మెస్ బకాయిలు విడుదల చేసి ప్రతి జిల్లాకు గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దోసపాటి చిరంజీవి, పిడిఎస్‌యు నాయకులు చల్ల గణేష్,మహేష్,సాయి ,సతీష్,విప్లవ్,తదితరులు పాల్గొన్నారు.




# ప్రత్యేక అధికారిగా సుధాకర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

**నూతనకల్,4జులై,ప్రభాతవార్త :**



మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా టి.సుధాకర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారికి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపివో శశిక ళ,పంచాయతీ కార్యద ర్శులు ,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి

## కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్

**నూతనకల్,4జులై,ప్రభాతవార్త :**



స్వామి వివేకానంద ఆశయ సాధనకు నేటి యువత ముందుకు రావాలని మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ కోరారు. గురువారం పాఠశాలలో గౌడిఢశాల రేణుక లింగన్నగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద వర్థంతి వేడుకలలో పాల్గొని మాట్లాడారు.ఆధ్యాత్మికవేత్త,యువతకు స్ఫూర్తి ప్రధాత తన ఆలోచరలు సమర్థవంతమైన ప్రసంగాలతో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసిన ప్రజ్ఞాశాలి స్వామి వివేకానందుడన్నారు.అలాంటి మహనీయుడు సూచించిన సూక్తులను, నియమాలను పాటిస్తూ నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకోసం కృషి చేఆయలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారగాని విజయలక్ష్మి,ఉపాధ్యాయులు గుర్రం యాదగిరిగౌడ్,మతిన్,వీరన్న,య ఃశ్వంత్ ౦నీ త,యాస్మిన్,హేమలత,ప్రియాంక,హేమ,పావని,తదితరులు పాల్గొన్నారు

# ఐదేళ్ల పదవీకాలం సంతృప్తినిచ్చింది

**త్రిపురారం,4జులై,ప్రభాతవార్త :**

జెడ్పీటిసిగా తన పదవీకాలంలో తమ పరిధిలో ప్రజా సమస్యల కోసం చేసిన కృషి సంతృప్తినిచ్చిందని జెడ్పీటిసి ధనావత్ భారతి అన్నారు.గురువారం నాటికి తన పదవికాలం పూర్తయిన సందర్భంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణకాంత్ నాయక్, సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బానావత్



సైదులు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడు తిరుపతి నాయక్‌ల ఆధ్వర్యంలో జెడ్పీటిసి భారతి దంపతులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్ష జెడ్పీటిసిగా ప్రభుత్వం తనకు కేటాయించిన నిధులను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు తెలిపారు. పదవితో సంబంధం లేకుండా సంఘ సమస్యల పరిష్కారం తనవంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో బాలాజి నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగ్యా నాయక్, ధర్మానాయక్,లావూరి వెంకన్ననాయక్, సంఘం జిల్లా నాయకులు రాందాస్‌నాయక్,సంఘం స్కైలాబ్ నాయక్,హరి నాయక్,శ్రీనివాస్ నాయక్,నారాయణ, ఉన్నారు.

# పారిశుధ్యం ,ప్రజారోగ్యంపై దృష్టి సారించండి

## డిఎల్‌పివో రాఘవరావు

**త్రిపురారం,4జులై,ప్రభాతవార్త :**

ప్రస్తుత వర్షాకాలం సీజన్ దృష్ట్యా గ్రామాలలో సీజనల్,అంటంవ్యాధులు,విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుధ్యం ,ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి మైనేని రాఘవరావు అన్నారు.జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని అన్ని గ్రామపంచయాతీలలో నిర్వహించిన గ్రామస్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలిం చారు.త్రిపురారం,అంజనపల్లి,నీలాయిగూడెం, సత్యనారాయణపురం గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సందర్శించి ధరకాస్తుల స్వీకరణను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారం కొరకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ,పంచాయతీ కార్యదర్శి అన్ని శాఖల సమన్వ సహకారంతో సమస్యలపై క్షేత్రస్థాయిలో వైద్యారోగ్య సిబ్బంది సమన్వయం చేసుకుంటే దోమల నివాణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడంతోపాటు మురుగు నీరు నిల్వ లేకుండా చూస్తారన్నారు.మంచినీటి పైప్‌లైన్‌ల లీకేజి అరికట్టడంతోపాటు క్లోరినేషన్ , నీటి ట్యాంకులను శుభ్రం చేయడం తదితర పనులను ప్రతి గ్రామ పంచాయతీలో పారిధశుద్య కార్మికులు ,ఎన్ఎంలు,ఆశావర్కర్లు విష జ్వరాల పట్ల అవగాహన కల్పిస్తారన్నారు. పంచాయతీ రాజ్ శాఖకు చెందిన ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే ఎక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా అందుబాటులోఉండి గ్రామస్థాయిలోఅన్ని శాఖలను సమన్వయం చేసుకుంటే పని చేయాలని, విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదాన్నరు. మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో ధరఖాస్తులు అందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపివో కోడిరెక్క రాజేందర్, ఏఈలు గార్లపాటి వెంకట్‌రెడ్డి, నాగేళ్ల రవీందర్‌రెడ్డి,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,వివి శాఖల సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలు రద్దు చేయాలని విద్యాసంస్థల బంద్

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూర్ మండలం మున్సిపాలిటీ కేంద్రంలో ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నీటి పరీక్షలు రద్దుచేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం పాఠశాలలో బంద్ నిర్వహించారు. అనంతరం పరీక్ష ప్రతులను దహనం చేశారు. అనంతరం వివిధ సంఘాల నాయకుల ప్రతినిధులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలో అనేక అవకతవకలు జరిగాయని, నిజమైన విద్యార్థులకు, ప్రతిభ కలిగిన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఆరోపించారు. నీట్ కౌన్సిలింగ్ రద్దుచేసి కొత్తగా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారులు ఉన్న బీజేపీ ప్రభుత్వం నీట్ పరీక్షల పట్ల అజాగ్రత్తగా వ్యవహరించి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేసిందని వారు అన్నారు. 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని, ఆరవ తేదీన నిర్వహించే కౌన్సిలింగ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రశ్నాపత్రాలు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌విఐ మండలాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాసు, ఎస్ఎఫ్ఐ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బుర్రు అనిల్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు బుర్ర శ్రీనివాస్, ఎన్ఎస్‌వి నాయకులు వల్లపు మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారిగా రాములు బాధ్యతల స్వీకరణ

**పెన్‌పహాడ్,4జులై,ప్రభాతవార్త :**



మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల పదవీకాలం బుధవారంతో ముగిసిపోగా జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు పెన్‌పహాడ్ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా సివిల్ సప్లై అధి కారి రాములు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కింది స్థాయి అధికారులతో కలిసి ఎప్పుడు అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి కృషి చేస్తానని,అధికారులు తనకు సహకరించాలని కోరారు. మండల,గ్రామస్థాయి అధికారులు మండలానికి ఆహ్వానించి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఎంపిడివో జె.వెంకటేశ్వరరావు,ఎంపివో నరేష్,సూపరిండెంట్ బాణాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వహీదాబేగం, జూనియర్ అసిస్టెంట్ సంపత్,ఏపివో రవి,పంచాయతీ కార్యదర్శి రమేష్ నాయక్,శివ,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం అందించాలి

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఏ.దేవికలు సందర్శించి హాస్టల్లో ఉన్న విద్యార్థులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, సిబ్బంది అందుబాటులో ఉండి విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. దాదాపుగా మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందమంది, ఆదర్శ పాఠశాలలో 600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, విద్యార్థులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహంలో ఉండి ప్రభుత్వం అందించే అవకాశంను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. వీరితో ఆయన వెంట ఎంపీవో జి.ధనుంజయ్ తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జెడ్పిహెచ్ఎస్ అనంతరం వారి సహకారంతో డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సౌజన్యంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఇతరత్రా ఏ అవసరాలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎండి.సలీమ్, అసోసియేషన్ అధ్యక్షులు పక్కిరి కొండల్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, గ్రామ సెక్రెటరీ వెంకటేష్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఒరుగంటి రమేష్, పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేష్, పాఠశాల చైర్మన్, మాజీ వార్డు మెంబర్స్, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతిపత్రం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని యాదగిరిగుట్ట ఎమ్మార్వో వైటి.వెంకటేశ్వర్లుకి మహిళా మోర్చా నాయకురాలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం యాదగిరిగుట్ట పట్టణ మహిళా మోర్చా మహిళా నాయకురాలు పట్టణ అధ్యక్షురాలు బొడ్డు సుజాత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భోనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ బొమ్మగాని రాజమణి మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలు వెంటనే నెరవేర్చాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రజలకు ఓట్లు దండుకోవడమే జరిగింది. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా హామీలను తుంగల్లో తొక్కిడాని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి పట్టణ బీజేపీ ఉపాధ్యక్షురాలు బోడ రాధ, సీనియర్ నాయకురాలు రచ్చ హేమలత, భువనగిరి అవంతిక, లక్ష్మి, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



## తుక్కాపురం ఎంపీటీసీకి ఘనంగా వీడ్కోలు సమావేశం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని తుక్కాపురం గ్రామ పంచాయతీ అవరణలో గురువారం స్పెషల్ ఆఫీసర్ అంబికా ఆధ్వర్యంలో తుక్కాపురం ఎంపీటీసీ రసాల మల్లేశం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వారికి తుక్కాపురం, గౌసనగర్, ఎర్రంబెల్లి గ్రామాల నాయకులు ఘనంగా పూలమాల, శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, తుక్కాపురం మాజీ సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, గౌస్ నగర్ సర్పంచ్ ఈర్ల పుష్ప కృష్ణ, మాజీ ఎంపీటీసీ నల్లమాస సత్యనారాయణ, గ్రామ సెక్రటరీ రాజు, అబ్బురి శ్రీను, తుక్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు రసాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి

భువనగిరి ప్రభాతవార్త:



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని భువనగిరిలో ఏర్పాటు చేయాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం భువనగిరి జగదేవపూర్ చౌరస్తాలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి జీఎంపిఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలామల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ మాటూరు బాలరాజు, ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం మాజీ డైరెక్టర్ బండారు నర్సింహ్మా, జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బుడమ శ్రీశైలం, సహాయ కార్యదర్శులు ఎల్లముల సత్యనారాయణ, కొండె శ్రీశైలం, మద్దెపురం బాలనర్సింహ్మా, జిల్లా కమిటీ సభ్యులు పాక జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులపై పోలీసుల దాడి

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై గురువారం పోలీసులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెల్ట్ షాప్ నిర్వహకుడు, మాజీ ఎంపీటీసీ కొండం రఘురాములు మద్యం షాపులో ఆకస్మిక దాడి నిర్వహించినట్లు తెలిపారు. షాపుదారులు ఇకనైనా మానుకోవాలని, లేదంటే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త



## దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం: ఎగ్గిడి శ్రీశైలం

ఆలేరు ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య త్యాగం చిరస్మరణీయమని ఆలేరు కురుమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యక్షధులు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని, గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, జుకంటి ఉప్పలయ్య, మల్లెల శ్రీకాంత్, జెట్టా సిద్ధులు, ఎగ్గిడి ఉప్పలయ్య, పెరవు శ్రీశైలం, రాములు, కుండే సంపత్, కుళ్ళళ సిద్ధులు, పిక్క శ్రీనివాస్, మంగ నర్సింహులు, జెల్లీ నర్సింహులు, కొన్నే మల్లేష్, ఎగ్గిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్, పేపర్ లీకులకు కారణమైన ఎన్టీఏ సంస్థను రద్దు చేయాలి

మోటకొండూర్ ప్రభాతవార్త:




నీట్, పేపర్ లీకులకు కారణమైన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని ఆలిండియా విద్యా యువజన సంఘాల ఐక్య కార్యచరణ కమిటీల పిలుపుమేరకు మండల కేంద్రంతో పాటు మండలంలో ఉన్న వివిధ గ్రామాల్లో విద్యాసంస్థలు బంద్ చేస్తూ ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి రేగు రమేష్, ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బీరకాయల మధు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బొలగాని అశోకు, ఎన్ఎస్‌యుఐ టౌన్ ప్రెసిడెంట్ ఇప్ప మహేష్, బీరకాయల కిరణ్, గడ్డం మహేష్, దేవరకొండ కార్తీక్, వీర్లమని, మత్స్యగిరి, లెనిన్ గౌడ్, నరసింహ, దినేష్ శ్రీశైలం, వినయ్ కుమార్, ప్రదీప్, సోహెల్, శివ ప్రసాద్, నరసింహ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

భువనగిరి ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, పోరాటంలో అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టరేటు కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సి కార్పొరేషన్ ఈడి శ్యాంసుందర్, కలెక్టరేటు సూపరింటెండెంట్ రామారావు, అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో విద్యా సంస్థల బంద్

నేరేడుచర్ల జూలై 4 ప్రభాతవార్త

నీట్ పరీక్ష పత్రాలు లీక్‌కు నిరసనగా నేరేడుచర్లలో గురువారం ఏఐఎస్ఎఫ్, ఏవైవైఎఫ్, డివైఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐల ఆధ్వర్యంలో విద్యా సంస్థ ల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవైవైఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎల్లు సైదులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఎస్‌కె.ఇస్తియాక్‌లు మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాలు లీక్ చేసి 24 లక్షల మంది జీవితాలతో ఎన్‌టిఏ చెలగాటమాడిందని ఆరోపించారు. ఇటీవల నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని, పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నీట్ విధానాన్ని వెనక్కు తీసుకోవాలని, పాఠశాలల మూసివేతను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వానికే



అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చ రవి, సుబ్బు, సతీష్, వై.సాత్విక, అరుణ్ ఆకీరానందన్, వేదాంత్ పార్థు, జయంత్, ధృతి, నరేష్, భరత్, వివేక్ పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన పెంచికల్‌దిన్న విద్యార్థిని

### విద్యార్థిని సన్మానించిన పాఠశాల సిబ్బంది

నేరేడుచర్ల జూలై 4 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పత్తిపాటి ఉదయశ్రీ గత మార్చి 2024లో జరిగిన 10వ తరగతిపబ్లిక్ పరీక్షల్లో 9.7 శాతం జీపీఏ సాధించి రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐటి) బాసరనందు 5 సంవత్సరాలఇంజనీరింగ్ ఇంటిగ్రేటెడ్ కోర్సు నందు సీటు సాధించింది. ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థినిని గురువారం పూలమాలలు, శాలువాలు,జ్ఞాపికతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ




కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్‌దిన్న ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు టి.రాఘవరెడ్డి, ఎల్.గోపయ్య, కె.ఆర్.శ్యాంసుందర్‌రావు, కె.యాదయ్య, ఎస్.అనిల్‌కుమార్, కె.సైదులు, పాఠశాల సిబ్బంది, వి.నవీన్‌కుమార్, ఎస్‌కె.బాబా, నాగమణి, కోటమ్మ, అమ్మ ఆదర్శపాఠశాల కమిటి చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తు లు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగా 77వ జయంతి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 4 ప్రభాతవార్త

మున్నూరు కాపు సంఘం నాయకులు, దివంగత వంగవీటి మోహనరంగా 77వ జయంతిని హుజూర్‌నగర్ పట్టణంలో మున్నూరు కాపు సం ఘం ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీపార్క్ వద్ద ప్రత్యేక కేక్‌ను కట్ చేసి ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిసి కులాల నుంచి ఎదిగిన నాయకుడిగా, కా పుల సమస్యలపై పోరాడిన టైగర్ వంగవీటి మోహనరంగా అన్నారు. ఆయన ఆశయ సాధనకు మున్నూరు కాపులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, నాయకు లు గనిపిశెట్టి సత్యనారాయణ, పుప్పాల రవి, కొట్టు శేఖర్, కొట్టు బాబు,



రాంశెట్టి రాంబాబు, బండి నాగేశ్వరరావు, వెంకయ్య, కొట్టు మోహన్ రావు, శిరంశెట్టి గోపి, రాళ్లబండి రామారావు, కొట్టు సందీప్, ఊసా నరేష్, కంచర్లకుంట రవి, శ్రీహరి, నరేష్, జయరాజు, గూడెపుదీప తదిత రులు పాల్గొన్నారు.

## పట్టణాల అభివృద్ధిలో రాజీపడం నిదులు ఇస్తాంపనులు పూర్తి చేయండి

### సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేస్తే పరిష్కరిస్తా

### సమీక్ష సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నేరేడుచర్ల జూలై 4 ప్రభాతవార్త

పట్టణాల అభివృద్ధిలో రాజీ లేకుండా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నా రు. గురువారం సాయంత్రం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో పట్టణానికి మంజూరైన టి యు ఎఫ్ ఐ డి సి నుండి మంజూరైన రూ.15కోట్ల పనులపై వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులతో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. మున్సిపాల్టీ అభివృద్ధి పనులకు నిధులు ఇస్తాం పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారు ల దేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మున్సిపాల్టీలకు మంజూరైన అభివృద్ధి నిదులు ప్రస్తుత ప్రభుత్వంలో రద్దు చేయగా హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాల్టీలకు మంజూరైన అభివృద్ధి నిదులను ప్రభుత్వం నుండి మినహాయింపు కోరగా హుజూర్‌నగర్ మున్సిపాల్టీకి రూ.25 కోట్లు, నేరేడుచర్ల మున్సిపాల్టీకి రూ.15 కోట్లు, యదావిధిగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నేరేడుచర్ల మున్సిపాల్టీలో గతంలో ప్రారంభించిన ప్రధాన రహదారుల పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయని 1వ వార్డు కౌన్సిలర్ కొణతం చిన వెంకటరెడ్డి మంత్రి దృష్టికి తీసుకు రాగాపనులు పురోగతిపై ప్రజారోగ్యశాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లును వివరణ కోరగా వివిధ కారణాలతో పనులు నిలిచిపోయాయని త్వరలో గుత్తేదారు పనులు ప్రారంభిస్తారని తెలిపారు. రహదారి విస్తరణకు ఇబ్బందిగా ఉన్న స్థంభాలను, ట్రాన్స్ పార్మర్లను తక్షణమే తొలగించాలని ట్రాన్స్‌కో ఏఈపందిరి శ్రీనివాస్‌కు ఆదేశాలిచ్చారు. 8వ వార్డులో ఆటోనగర్‌కు మంజూరు చేసిన ప్రభుత్వ మిగులు స్థలంలో పేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత కోరారు. ఈసమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, సయ్యద్




బాషా, వేమూరి నాగవేణి, బానోతు లలితాబరత్, షేక్ షహనాజ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, మార్కెట్‌కమిటి చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ సురగి సదులు, మున్సిపల్ కమీషనర్ అశోక్‌రెడ్డి, ప్రజారోగ్యశాఖ ఈఈ సత్యనారాయణ, డీఈ రమాదేవి, ఏఈ స్వాతి, ట్రాన్స్‌కో ఏడిఏ సక్రునాయక్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## మేళ్లచెరువు మండల స్పెషల్ ఆఫీసర్‌గా ఎస్.పద్మ

మేళ్లచెరువు జూలై 4 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జిల్లా సహకార బ్యాంకుల అధికారి (డీసిఓ) మేళ్లచెరువు మండల స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలను చేపట్టారు. మండల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అజ్గర్ అలీ, శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ రహమాన్, రామకృష్ణ, చక్రవర్తి, మాజీ ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, మాజీ జడ్పీటీసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా సాయినాదుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు జూలై 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవం, హారతులు, అభిషేకములు, దైవనామస్మరణ భజన లు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల జూలై 4 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలో ఈనెల 5, 6 తేదీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ గురువారంఒక ప్రకటనలో తెలిపారు. జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణలో భాగంగా నేరేడుచర్లటౌన్ 1 ఫీడర్ పరిధిలోని మజీద్ పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పు పనులు చేపడుతున్నందున శుక్ర, శనివారాల్లో ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.లవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రోటరీ గ్లోబల్ ఛాంపియన్ ఆధ్వర్యంలో ఉపాధి చేయూత

### .రెండు పేద కుటుంబాలకు గ్యాస్ ఇస్త్రీ పెట్టెలు అందజేత

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 4 ప్రభాతవార్త

రాయల్ గ్లోబల్ ఛాంపియన్స్ హైద్రాబాద్ వారి సహకారంతో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రెండు నిరుపేద రజక కుటుంబాలకు షిర్డీ సాయిబాబా మందిరం చైర్మన్ త్రిపురమల్ల అంజయ్య చేతుల మీదుగా గ్యాస్ ఆధారిత ఇస్త్రీ పెట్టెలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా త్రిపురమల్ల అంజయ్య మాట్లాడుతూ రోటరీ గ్లోబల్ ఛాంపియన్స్ హైద్రాబాద్ వారి సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవా కార్య క్రమాలు చేపడుతూ హుజూర్‌నగర్ పట్టణంలో నిరుపేద కుటుంబాలైన చెరుకు రామారావు, గండారపు వెంకటేశ్వర్లుకు గ్యాస్ ఆధారిత ఇస్త్రీ పెట్టెలను అందజేసి వారి కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో షిర్డీ సాయిబాబా దేవాలయం ప్రధాన కార్యదర్శి, 4వ వార్డు కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, చేపూరి అనంతరాములు, దోర్నాల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# నాగారం బంగ్లాలో మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*నాగారం 04 ప్రభాతవార్త*





తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ ఆధ్వర్యంలో గురువారం నాగారం బంగ్లాలో శాలువాతో సన్మానించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నాగారం బంగ్లాలోని ఇన్స్పెక్షన్ బంగ్లా శిథిలావస్థకు చేరిందని దానిని తొలగించి రెండు కోట్లతో పునర్నిర్మాణం చేపడుతామని దానితో పాటే ప్రజా అవసరాల నిమిత్తం మరో రెండు భవవనాలు ప్రభుత్వ ఆఫీసుల కోసం నిర్మాణం చేపట్టడానికి ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. నాగారం మండల కేంద్రానికి ప్రత్యేకంగా పేదల కోసం 300 ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం హయాంలో ఒక నాయకుడు తన స్వలాభం కోసం వరద ఊరి పైకి వచ్చేలాగా ఆనకట్టలు కట్టి ఎత్తైన భవనం నిర్మించుకున్నాడని ఎద్దేవ చేశారు. అనంతరం ఇటీవల పసునూరు పాల సంఘం చైర్మెన్‌గా ఎన్నికైన బిక్కి శ్రీనును మంత్రి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్ రెడ్డి, ఓరుగంటి సత్యనారాయణ, కడారి సోమయ్య, కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, ముకుందరెడ్డి, యాదవరెడ్డి, కొంపెల్లి శ్రీను, ఉపేందర్, సూరయ్య, రాములు, ఏకస్వామి, జలందర్, ప్రవీన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థితికి రావాలంటే చదువు ఒక్కటే మార్గం

### ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్

### పదిలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు సన్మానం

*తిరుమలగిరి సాగర్, జూలై 04, ప్రభాతవార్త:*

విద్యార్థులు ఉన్నత స్థితికి రావాలంటే చదువు ఒక్కటే మార్గమని ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో విద్యనభ్యసించిన రంగుండ్లతండా, ఎల్లాపురంతండాకు చెందిన అంగోతు రవినాయక్ పద్మల కుమారుడు అంగోతు నంద, రమావత్ స్వామినాయక్ మంగిల కుమారుడు రమావత్ సర్దార్‌లు పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించినందుకు గాను వీరిని ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ విద్యార్థులను శాలువ, పూలమాల, షీల్డ్‌లతో సత్కరించి ఒక్కొక్కరికి రూ. 5 వేల క్యాష్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వీరు 10/10 సాధించడంతో పాటు ఐఐటీ బాసరాలో సీటు సాధించినట్లు తెలిపారు. సమాజంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి రావాలంటే చదువు ఒక్కటే మార్గమని, అన్ని పేద వర్గాల్లో వెలుగు విద్య ద్వారానే సాధ్యమన్నారు. గత 14 సంవత్సరాలుగా విద్య, ఉపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు నిర్వహజస్తున్నామన్నారు. నందునాయక్, సర్ధార్‌నాయక్‌లు భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరుకోవలని అయన అకాంక్షించారు. వారికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని, కష్టపడి కూలీపని చేసుకుంటూ తమ కుమారులను చదివించుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రుల కష్టం అదర్శనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వినయ్‌కుమార్, అమృతయ్య, జార్జ్, జటావత్ భాను, మాజీ సర్పంచ్ భిక్షంనాయక్, మాజీ ఎంపీటీసీ



దేవ్‌నాయక్, నాయకులు కర్రం శంకర్‌నాయక్, పాస్టర్ బాలునాయక్, రవియాదవ్, మన్నెం కోటి, రావుల రాముయాదవ్, శేఖర్‌గౌడ్, మోకారల అనిల్, వట్టె మోహన్‌రాజ్‌యాదవ్, అంగోతు శివనాయక్ తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో అంచనా విలువ రూ.కోటితో సీసీ రోడ్లకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుందరయ్య కాలనీకి త్వరలో విద్యుత్, రోడ్లు, మంచినీటి సమస్య లేకుండా చేస్తానని ఆయన అన్నారు. విద్యుత్ రోడ్లు మంచినీటి సమస్య లేకుండా చేస్తాని ఆయన అన్నారు. ( అందరి సహకారంతో తిరుమలగిరి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, మున్సిపాలిటీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంటి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పాలకుర్తి రాజయ్య, సుకంర జనార్ధన్ కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, గిలకత్తుల ప్రియలత, రాము గౌడ్, ఫత్తేపురం సరిత, రేణుక, శ్రీలత, జితేందర్, కాంగ్రెస్, మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొంపెల్లి సోమయ్యకు నివాళులు

*మోత్కూర్ ప్రభాతవార్త:*




మోత్కూరు మండల పాలడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపెల్లి సోమయ్య శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మరణించినందున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించి, పార్టీ పట్ల తనకున్న విధేయతను స్మరిస్తూ, అంత్యక్రియలకు ఆసరగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున రూ.6వేలను తన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు అంతటి వెంకటయ్య, మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ ముక్కముల వీరయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, రిటైర్డ్ విద్యాధికారి బద్ధం యాదిరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు వల్లపు సైదులు, ముక్కంలా గంగుమల్లు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి వార్త

**తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం**

# ట్రిపుల్ ఐటికి ముగ్గురు విద్యార్థులు ఎంపిక

*శాలిగౌరారం ప్రభాతవార్త:*

శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన నూక భద్రయ్య కుమారుడు నూక సాయి గణేష్ ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యాడు. సాయి గణేష్ పెర్కకొండారం జడ్పీ స్కూల్‌లో ఎస్ఎస్‌సి 10/10 జీపీఏ సాధించి మండలంలో టాపర్‌గా నిలిచాడు. శాలిగౌరారం మార్కెట్‌కు చెందిన బొడ్డు శంకర్ కుమార్తె బొడ్డు యజ్ఞశ్రీ శాలిగౌరారం జడ్పీ స్కూల్‌లో ఎస్ఎస్‌సి చదివి 9.7 జీపీఏ సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యింది. శాలిగౌరారం గ్రామానికి చెందిన కర్నాటి శంకర్ కుమార్తె కర్నాటి తేజశ్విని వల్లాల మోడల్ స్కూల్ ఎస్ఎస్‌సి చదివి 9.7 జీపీఏ సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యింది. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

# ఎరువుల షాపుల తనిఖీ

*తిరుమలగిరి ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని పలువురి ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులకు ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారా అందుతున్నాయా లేదా అని, అలాగే డీలర్లు అందరూ ప్రతిరోజు ఎరువుల నిల్వలని ఈ పాస్ మిషన్ నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎరువుల కొనుగోలు ఆధార్ కార్డ్ ఆధారంగానే చేయాలని సూచించారు. డీలర్లు ప్రతిరోజు తప్పనిసరిగా ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల స్టాకు బోర్డు రైతులకు కనపడే విధంగా ప్రదర్శించాలని సూచించారు. అనంతరం రైతుల పంట వివరములను ఎప్పటికప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట్ రెడ్డి, డీలర్లు ఈశ్వరయ్య, వెంకన్న, ఈశ్వర్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి

### కే.నాని

*తిరుమలగిరి ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి కే.నాని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, అందుకు యువకులు సైనికులుగా పనిచేయాలని సూచించినట్లు నాని తెలిపారు.



## ట్రాక్టర్ కాల్వలో పడి వ్యక్తి మృతి

*గరిడేపల్లి, జూలై 4 ప్రభాతవార్త*



మండలంలోని ఎల్బినగర్‌లో గురువారం ప్రమాదవశాత్తు జాన్‌పాడ్ మేజర్ కాల్వ పైనుంచి ట్రాక్టర్ కాల్వలోకి పడటంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఎల్బినగర్ గ్రామానికి చెందిన రెడపంగు నాగయ్య(40) అనే వ్యక్తి స్థానిక ఒక రైతు వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పొలం పనికి వెళ్లి కాల్వ కట్టపై నుంచి వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కాల్వలోకి పల్టీ కొట్టింది. ఈప్రమాదంలో డ్రైవర్ నాగయ్యకు తీవ్ర గాయాలు కావటంతో 108లో హుజుర్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి సూర్యాపేట ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చనిపోయిన నాగయ్యకు భార్య ఇద్దరు ఆడపిల్లలున్నారు. జరిగిన సంఘటనను పోలీసులు విచారణ చేస్తున్నారు.

## నీట్ అవకతవకలపై న్యాయవిచారణ జరిపించాలిః ఎస్ఎఫ్ఐ

*హాలియా, ప్రభాతవార్త. జూలై 4ః*




నీట్, యూజీసీ–సెట్, సీఎస్ఐఆర్, యూజీసీ కంబైన్డ్ సెట్ అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జీతో న్యాయవిచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ సాగర్ నియోజకవర్గ కార్యదర్శి కొరే రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రావత్ శోభన్‌నాయక్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కరించడాలని గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం అయిందని, ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని జాతీయ రీక్షల సమగ్రతకు కృషి చేయాలన్నారు. సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడాలని, ఉమ్మడి జాబితాలోని అంశమైన విద్యపై రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను తీసుకొని విద్యపై పూర్తి నియంత్రణ కోసం యత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగదీష్, చందు, వర్షిత్, మహేష్, హేమంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ః మున్సిపాల్ చైర్‌పర్సన్ సలహాదారులు



**హాలియా, ప్రభాతవార్త. జూలై 4ః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ 1వ వార్డు ఇబ్రహీంపేట గ్రామంలో అధికారులు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి గురువారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ధరకాస్తులుచేసుకుంటే వెంటనే సమస్యలు పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వార్డులో తీవ్రమైన కరెంటుకోత సమస్య ఉన్నదని అట్టి సమస్యలు పరిష్కరించి వార్డుకు హెల్పర్‌ను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ నీరు వృధా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వార్డుకు చెందిన అంజాద్‌ఖాన్ ధరఖాస్తును అందజేశారు. వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండీ అక్బర్‌ఖాన్, రాములుగౌడ్, వార్డు అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

*నార్కట్‌పల్లి, జూలై 4 ప్రభాతవార్త*



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో ఇమ్మార్టికల్స్ లెర్నింగ్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ మేళాకు విశేష స్పందన లభించిందని ప్లేస్మెంట్‌సెల్ డైరెక్టర్ డా౹౹వై.ప్రశాంతి తెలిపారు.గురువారం నిర్వహించిన జాబ్‌మేళాకు 400 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.ఐటీ నాన్‌ఐటీ రంగాల్లో అవకాశాలకు గాను బిటెక్, ఎంసిఏ, బిఎస్సీ కంప్యూటర్స్ మరియు ఇతర డిగ్రీ అర్హత కలిగిన విద్యార్థులు హాజరుకాగా వారిలో 150 మందికి పైగా ఆన్లైన్ ఇంటర్వ్యూను ఎదుర్కొన్నట్లు తెలిపారు.ఇమ్మార్టికల్స్ లర్నింగ్, నిఆ అండ్ భూపా కంపెనలనుండి కిరన్ మరియు వారి బృంద సభ్యులు పరీక్ష మరియు ఇంటర్వ్యూ ఆధారంగా ఉద్యోగార్థులను ఎంపిక చేశారు.కార్యక్రమంలో విప్రో, టిసిఎస్, జెపి మొర్గన్, మొర్గన్ స్టాన్లీ, కెపిఎంజి, గోల్డ్‌మాన్ సాచ్, హెచ్ఎస్‌బిసి తదితర కంపెనీలు బాజ్‌మెళాలో పాల్గొన్నాయని ఆమె తెలిపారు.

## విరిగిన కరెంటు స్థంబం.. పట్టించుకోని అధికారులు

విద్యుత్ సరఫరా లేక రైతుల అగచాట్లు



**నార్కట్‌పల్లి, జూలై 4 ప్రభాతవార్త** మండలంలోని నక్కలపల్లి గ్రామంలోని మూలబావి దేవతల బావి వ్యవసాయ భూములకు కరెంటు సరఫరా అయ్యే స్థంబము గాలికి విరిగిపడి నెల రోజులు దాటుతున్నప్పటికీ ఇంతవరకు దానిని తీయకపోవడంతో కరెంటు సరఫరా లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు.ఇంతవరకు వరిని నాటలేదని, రైతులు కరెంటు లేక వరిని కూడా నాటలేదని, ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా 20 ఎకరాల భూమి ఇప్పటివరకు సాగుచేకుండా రైతు ఇబ్బందులు పడుతున్నారని తమ గోసను వెల్లిబుచ్చారు.అధికారులు వెంటనే స్పందించి విరిగిపోయిన స్థంభాలను వెంటనే తొలగించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలి – జిల్లా ఎస్పీ



*నార్కట్‌పల్లి, జూలై 4 ప్రభాతవార్త*

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి సరైన న్యాయం అందేలా చూడడంతోపాటు ఎక్కడ ఆకూడా శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడ కుండా చూడాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. గురువారం నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ అమావాస్య వంటి సమయాలలో చెర్వుగట్టులో కూడా గట్టి భద్ర ఏర్పాటు చేయాలని, ఈ మధ్య జాతీయ రహదారిపై జరుగుతున్న వరుస సంఘనటలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో డిఎస్‌పి శివరాంరెడ్డి, సిఐ, ఎస్ఐ అంతిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని కురుమ సంఘం అధ్యక్షులు బాల సిద్దులు ఆధ్వర్యంలో కురుమ సంఘం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అనంతరం దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించి ఆనాటి దొరలకు వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూమండ్ల శ్రీనివాస్, భూమండ్ల అశోక్, బచ్చ శ్రీశైలం, దామర పరుశరాములు, జూకంటి మధు, బుగ్గ బాలరాజ్, చిర్ర రవి, బాల్ల మధు, గవ్వల సిద్దులు, వట్టిపల్లి మధు, బాల్ల విట్టల్, భూమండ్ల ఇస్తారి, బుగ్గ సిద్దులు, భూమండ్ల నాగరాజు, వస్పరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*గుండాల ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన నిరుపేద దారసోమయ్య అనారోగ్యంతో గురువారం మరణించారు. అంత్యక్రియలు కూడా చేయలేని కుటుంబం కావడంతో పరిస్థితిని వెంటనే స్థానిక నేతలు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకుపోయారు. విషయం చెప్పగానే ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. బ్లాక్ అధ్యక్షులు వీరపరప్ప యాదగిరి గౌడ్ సహకారంతో గుండాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు ఆ నిరుపేద కుటుంబం ఇంటికి పోయి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.షరీపుద్దీన్, నాయకులు అన్నెపర్తి యాదగిరి, డాక్టర్ పొడిశెట్టి వెంకన్న, దేవనబోయిన ఐలయ్య యాదవ్, కోడపర్తి భాస్కర్, ఆవుల సాయి, దార సైదులు, జిట్ట అంజయ్య, ఎండి.శిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల పుట్టినరోజు వేడుకల్లో కోమటిరెడ్డి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి యూత్ కాంగ్రెస్ నాయకులు బింగి నరేష్, మహేందర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ఆర్ అండ్ బి, సినీ ఆటో గ్రాఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ అనేక అవకాశాలు కల్పిస్తుందని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని, కష్టపడి పనిచేసిన కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పొత్నాక్ ప్రమోద్ కుమార్, తంగేళ్ళపల్లి రవికుమార్, బర్రె జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# మేళ్లచెరువు శ్రీస్వయంభు ఆలయమును గొప్ప స్థాయిలో ఉంచేందుకు ప్రత్యేక శ్రద్ధ

## భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**మేళ్లచెరువు జూలై 4 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో గురువారం రూ.55 లక్షల నిధులతో దక్షిణ రాజ గోపురం నిర్మాణమునకు భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన శ్రీస్వయ ంభు శివలింగం వేంచేసియున్న ఈ పవిత్ర ఆలయంను దేశంలోనే గొప్పస్థాయిలో ఉండే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి చక్కగా తీర్చిదిద్దుతామని హర్షధ్వానాల మధ్య అన్నారు. మేళ్లచెరువు మండలాన్ని వేల కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేయించా మని ఇంకా అభివృద్ధి చేసేందుకు అధిక ప్రాధాన్యతను ఇస్తానని, తెలంగాణ రాష్ట్రంలోని మేళ్లచెరువు మండలాన్ని అగ్రస్థానంలో ఉంచుతానని అన్నారు. గత 30 సంవత్సరాల నుంచి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

### షాదీఖానా, కమ్యూనిటి హాల్ నిర్మాణమునకు శంకుస్థాపన చేసిన ఉత్తమ్...

మండలకేంద్రమైన మేళ్లచెరువులో రూ.1 కోటి 50 లక్షల నిధులతో షాదీఖానా, కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు మంత్రి ఉత్తమ్ చేతుల మీదు గా భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మేళ్లచెరువులో, రామాపురంలో, హుజూర్‌నగర్‌లో, కోదాడలో మంచి స్థాయిలో షాదీఖానాలు నిర్మించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నానని అన్నారు.

### మేళ్లచెరువు నుంచి హైద్రాబాద్‌కు త్వరలో ప్యాసింజర్ రైలు..

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మేళ్లచెరువు నుంచి హైద్రాబాద్ వరకు ప్యాసింజర్ రైలు నడిచే విదంగా గట్టి ప్రయత్న ం చేస్తున్నామని సాధ్యమైనంత త్వరలో ప్యాసింజర్ రైలు కల్పిస్తామని అన్నారు. దేవాలయంలో అభివృద్ధి పనులు, నిర్మాణపనులు, షాదీఖానా లో అభివృద్ధి పనులు, నిర్మాణ పనులు నాణ్యవంతంగా ఉండాలని అన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, డీఈ రాజేశ్వరరావు, దామోదర్, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ మహేంద్రకు మార్, గుజ్జుల కొండారెడ్డి, తహసిల్దార్ జ్యోతి, ఎంపిడిఓ అజ్గర్ అలీ, స్పెషల్ ఆఫీసర్ పద్మ, ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సయ్యద్ మునావర్, కాకునూరు భాస్కర్‌రెడ్డి, కొట్టె సైదేశ్వరరావు, చాగంరెడ్డి గోవిందరెడ్డి, ఓరుగంటి నర్సి ంహారావు, కమతం శ్రీనివాసరావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డి, మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు దేవాలయ ధర్మకర్తలు, అ బివృద్ధి కమిటీల సభ్యులు, మసీదు, షాదీఖానాల అభివృద్ధి కమిటీల సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా, మండల పరిషత్‌లో ప్రత్యేక అధికారుల పాలన

**ఇప్పటికే ముగిసిన సర్పంచ్‌ల పాలన**

**స్థానిక సంస్థల ఎన్నికలపై రాని స్పష్టత**

**మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు**

**ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులే..**

**భువనగిరి ప్రభాతవార్త:** జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం గురువారంతో ముగిసింది. గురువారం సాయంత్రం నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తండా జెడ్పి, మండల పరిషత్ పాలకవర్గాలు కొలువుదీరి గురువారంతో ఐదేళ్లు పూర్తి అయింది. దీంతో మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం వారు తమకు కేటాయించిన మండలాల్లో విధుల్లో చేరాలని ఆదేశించడంతో తక్షణమే ప్రత్యేక అధికారులు విధుల్లో చేరారు. ప్రభుత్వం తిరిగి ఎన్నికలు నిర్వహించే వరకు మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. జిల్లాలో మొత్తం 17 మంది జెడ్పీటీసీలు, 17 మంది ఎంపీపీలు, 177 మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. వీరి పదవీకాలం గురువారంతో ముగిసింది. ఎంపీపీల స్థానంలో నియామకమైన ప్రత్యేక అధికారులు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.

# హుజూర్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

**అభివృద్ధి పనుల్లో అవినీతి చేస్తే చర్యలు తప్పవు**

**3 నెలల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీ పనులు పూర్తి**

**పేదలందరికి పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు**

**మున్సిపాల్టీ లే ఔట్‌లకు రక్షణ కల్పించాలి**

**అనుమతి లేని వెంచర్లపై చర్యలు తీసుకోవాలి**

**హుజూర్‌నగర్‌టౌన్/ రూరల్ ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణపరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మిస్తున్న క్రైస్తవుల స్మశాన వాటిక నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం హుజూర్‌నగర్ పట్టణ అభివృద్ధిపై మున్సిపాల్టీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చినప్పటి నుంచి హుజూర్‌నగర్‌కు కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి అన్ని గ్రా మాలకు రహదారుల విస్తరణకు, రైతులకు లిఫ్ట్‌ల సౌకర్యంతోపాటు హుజూర్‌నగర్ పట్టణ రహదారి, రింగ్‌రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఫణిగిరి గట్టు వద్ద ఇందిరమ్మ మోడల్ కాలనీలో 2,160 సింగిల్ బెడ్ రూం ఇండ్ల పనులు 3 నెలల్లో పూర్తి చేసి అర్హులైన పేదలందరికీ పార్టీలకతీతంగా అందజేస్తామని అన్నారు. హుజూర్‌నగర్ మున్సిపాల్టీలో అవినీతి, అక్రమ లే ఔట్‌ల విషయంలో మున్సిపల్ అధికారులు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాల్టీ అనుమతులు లేని వెంచర్ల వి షయంలో ఎన్ని ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రస్తుతం పని చేస్తున్న అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా పని చే యాలని న్యాయంగా వ్యవహరించాలని సూచించారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపాల్టీ ఒక విజన్‌తో ముందుకు వెళ్లి ఆదర్శ మున్సి పాల్టీగా రూపుదిద్దుకోవాలని అందుకు సంబంధిత అధికారులు సమిష్టిగా కృషి చేసి పని చేయాలన్నారు. అధికారులు అవినీతి చేసినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు ఉంటాయని అన్నారు. హుజూర్‌నగర్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేశామని నిర్మాణం కోసం స్థల సేకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. నాక్ ఆధ్వర్యంలో 30 మంది మహిళలకు రూ.2లక్షల 10 వేలతో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవో వి.శ్రీనివాసులు, తహసిల్దార్ మందాడి నాగా ర్జునరెడ్డి, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, సాముల శివారెడ్డి, ఎరగాని నా గన్నగౌడ్, కస్తాల శ్రావణ్‌కుమార్, జక్కుల శంభయ్య, కుంట సైదులు, ఓరుగంటి నాగేశ్వరరావు, కొమ్ము శ్రీను, ఫణికుమారి, ఎరగాని గురవ య్య, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.






# రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలి

## ఎస్పీ శరత్‌చంద్ర పవర్




**చిట్యాల, జులై 04, ప్రభాతవార్త:**

జాతీయ రహదారిపై నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తగు చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవర్ అన్నారు. గురువారం ఆయన స్థానిక స్టేషన్‌ని డిఎస్‌పి శివరామిరెడ్డితో కలిసి సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయరహదారి 65పై గల బ్లాక్ స్పాట్లను ఆయన తిరిగి చూశారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ దారిలో ఉన్న బ్లాక్ స్పాట్ జంక్షన్‌ను పరిశీలించి రాంగ్ రూట్‌లో రాకుండా ప్రత్యేకంగా వాహనాల ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని తెలిపారు. రైల్వే స్టేషన్ జంక్షన్ వద్ద వ్యతిరేక దిశలో వాహనాలు వస్తున్నాయని దాని వలన ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. సిఐ నాగరాజు ఎస్ఐ సైదాబాబులు ఎస్‌పికి స్వాగతం పలికారు.

# దొడ్డి కొమురయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకం

## దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలో ఎమ్మెల్యే మందుల



**తుంగతుర్తి, జూలై 4 ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధ పోరాటం తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, అతని జీవితం నేటి తరానికి స్ఫూ ర్తిదాయకమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకను పురస్కరించుకుని మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో గురువారం భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు నన్నబోయిన సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగంగా కొందరి చేతిలో ఉన్న వేలాది ఎకరాల భూమిని వారి చేతిలో నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచిన గొప్ప పోరాట యోధుడు దొడ్డి కొమురయ ్య అని కొనియాడారు. ఆయన సేవలు నేటికి ఎన్నటికి చిరస్థాయిగా నిలుస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యాక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు తప్పట్ల శంకర్, రావులపల్లి గ్రామశాఖ అధ్యక్షులు చింతకుంట్ల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ చింతకుంట్ల బాబు, మాజీ సర్పంచ్ వయ్య భాస్కర్, జిల్లా నాయకులు దాసరి శ్రీను, మిట్టగడుపుల అనుక్, దాయ ఝాన్సీ రాజిరెడ్డి, పచి ్చపాల వెంకన్న, వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూతం లింగయ్యయాదవ్, ఎన్ఎస్‌యుఐ కోఆర్డినేటర్ కొండ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కట్టంగూర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

**కట్టంగూర్,జూలై 4,ప్రభాతవార్త**

జిల్లాలో నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా నూతన ఎస్పీ శరత్‌చంద్రపవార్ గురువారం మధ్యాహ్నం జాతీయ రహదారిపై ఉన్న కట్టంగూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్ మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం కట్టంగూర్ ఎస్ఐ నన్నెపంగ శ్రీనుతో మండలంలోని గ్రామాల పరిస్థితి,నేరాల పరిస్థితి వివరాలను సేకరించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ వెంట నల్లగొండ డిఎస్‌పి శివరామిరెడ్డి, నకిరేకల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.